# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 154 | సోమవారం 02 -06 -2025 | పేజీలు : 12 | వెల - 3




## అన్ని రేషన్ షాపుల్లో సీసీ కెమెరాలు

- సరుకుల పంపిణీలో పారదర్శకత
- ఫిర్యాదులకు క్యూఆర్ కోడ్ స్కాన్..
- ఏ రేషన్ షాపు నుంచైనా సరుకులు తీసుకోవచ్చు
- పోర్టుల వద్ద చెక్‌పోస్టులతో అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- కొత్తగా 7 లక్షల దరఖాస్తులు: మంత్రి నాదెండ్ల
- రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ ప్రారంభం

2లో

రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. అన్ని రేషన్ డిపోల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి రేషన్ షాపు వద్ద ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఫిర్యాదులు, సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు. వీటిని పౌరసరఫరాల శాఖ కమిషనరు నేత ృత్వంలోని కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీని ఆదివారం ఆయన ప్రారంభించారు. కాకినాడ జిల్లా పిఠాపురం 18వ వార్డులోని రేషన్ షాపులో కార్డుదారులకు మంత్రి నాదెండ్ల సరుకులు అందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 29,761 రేషన్ షాపుల ద్వారా 1.44కోట్ల మంది కార్డుదారులు, 4.42 కోట్ల మంది ప్రజలకు సరుకుల పంపిణీని ప్రారంభించామన్నారు. 15.65 లక్షల మంది దివ్యాంగులు, 65 సంవత్సరాల వయసు దాటిన వృద్ధులకు 5వ తేదీలోగా డీలర్లు ఇంటింటికి వెళ్లి సరుకులు అందజేస్తారని చెప్పారు.



## మరి వారి మాటేంటి?

### సనాతన ధర్మాన్ని 'కలుషిత ధర్మం' అన్న వారిపై చర్యలు తీసుకోలేదేం?

### వారి క్షమాపణలేవీ: పవన్ కల్యాణ్

శర్మిష' పనోలీ అరెస్టును ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆక్షేపించారు. లౌకికవాదం అనేది రెండు వైపులా రాకపోకలు సాగించే రోడ్డులా ఉండాలని 'ఎక్స్'లో వ్యాఖ్యానించారు. 'న్యాయవిద్యార్థిని శర్మిష' వాడిన భాష, మాటలు విచారకరం. కొందరికి మనస్తాపం కలిగించేలా ఉన్నాయి. ఆమె తన తప్పు తెలుసుకుని పోస్టును డిలీట్ చేసి.. బహిరంగ క్షమాపణ చెప్పారు. అయితే బెంగాల్ పోలీసులు వేగంగా స్పందించి ఆమెపై చర్య తీసుకున్నారు. మరి సనాతన ధర్మాన్ని అవహేళన చేసి కోట్ల మంది మనసులను టీఎంసీ ఎంపీలు, ఎన్నికైన నేతలు గాఢంగా గాయపరచినప్పుడు వారు ఏం చేశారు? మన ధర్మాన్ని కలుషిత ధర్మమని (మమతా బెనర్జీ) వ్యాఖ్యానించినప్పుడు ఇంత గగ్గోలు పెట్టలేదేం? వాళ్ల క్షమాపణలేవీ? సత్వర అరెస్టులేవీ' అని నిలదీశారు. 'దైవ నింద ఎల్లప్పుడూ ఖండనార్హం. అయితే లౌకికవాదం అనేది కొందరికి రక్షణ కవచంలా, ఇంకొందరిపై ఖడ్గంలా ఉండకూడదు. పశ్చిమ బెంగాల్ పోలీసులూ.. అందరి పట్ల న్యాయంగా వ్యవహరించండి' అని సూచించారు. ఆయన పోస్టును బీజేపీ సీనియర్ నేత సువేందు అధికారి 'ఎక్స్'లో షేర్ చేశారు.

### సేవలు సమాధి చేయడమే విజనా



2లో

వలంటీర్లను రోడ్డున పడేశారు: జగన్



## అమ్మకు సాయం అందేనా?

- 2021 మే నుంచి నిలిచిన కేసీఆర్ కిట్ పథకం
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక
- ఎంసీహెచ్ కిట్‌గా పేరు మార్పు
- ఆ తర్వాతా అమలు కాని వైనం నాలుగేళ్లలో
- రూ.862 కోట్లకు చేరిన పథకం బకాయిలు
- పేరు మార్చాల్సి వస్తుందని కేంద్ర పథకంలో చేరని
- గత ప్రభుత్వం 'మాతృ వందనం'లో చేరే
- యోచనలో కాంగ్రెస్ సర్కారు



## మూగరోదన.. వినేదెవరు?

- కబేళాలకు పశువుల తరలింపు
- దారుణంగా వాహనాల్లో కుక్కి రవాణా
- కానరాని కనీస నిబంధనలు
- ఏటా జిల్లాలో తగ్గిపోతున్న ఆవులు, గేదెలు

జిల్లాలో మూగజీవాల అక్రమ రవాణా యథేఛగే సాగుతోంది. ఇప్పటివరకూ వ్యవసాయం, పాల ఉత్పత్తి కోసం పశువులను పెంచారు. కానీ ఇప్పుడు కొంతమంది దగ్గరుండి వాటిని కబేళాలకు పంపుతున్నారు. పశుపోషణ భారమై.. యంత్రాలతో సాగుచేస్తున్నవారు పశువులను విక్రయిస్తున్నారు. సాటి రైతుకు విక్రయిస్తే ఫర్వాలేదు కానీ..

తిరుమలలో వైసీపీ మళ్లీ కుట్రలు

## మొదలు పెట్టింది



- ఒక పథకం ప్రకారం అచ్చారావుతో
- వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామా
- అడించిందన్న మంత్రి నారా లోకేశ్
- చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలో
- టీటీడీ భక్తుల సౌకర్యాలకు పెద్ద పీట
- వేస్తూ నిరంతరం సేవలు
- అందిస్తోందని కితాబు

2లో

### సిక్కిం వరదల్లో విజయనగరం తహసీల్దార్



2లో

## జూన్ 5న తెలంగాణ కేబినెట్ సమావేశం



2లో

# అన్ని రేషన్ షాపుల్లో సీసీ కెమెరాలు

పోర్టబులిటీ విధానం అమలు కోసం ప్రతి రేషన్ డిపోకు అదనంగా 10శాతం సరుకులు ఇచ్చామన్నారు. కార్డుదారులు ఎక్కడి నుంచైనా తమకు అందుబాటులో ఉన్న రేషన్ షాపు ద్వారా సరుకులు తీసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.రేషన్ షాపుల ద్వారా పంపిణీని అడ్డుకునేందుకు పలువురు కోర్టుల ద్వారా ప్రయత్నం చేశారని, వాటిని ప్రభుత్వం అధిగమిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బియ్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపామన్నారు. పోర్టుల వద్ద చెక్‌పోస్టులు, నిఘా ఏర్పాటుచేసి బియ్యం అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన కార్డులు, కుటుంబసభ్యుల చేర్పు, తొలగింపులు, చిరునామా మార్పు తదితరాల కోసం 7 లక్షల దరఖాస్తులు వచ్చాయని, 21 రోజుల్లోగా వీటిని పరిష్కరించి కొత్త కార్డులు అందజేస్తామని చెప్పారు.

ఎండీయూ వాహనాలు తొలగించి, రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీని పునరుద్ధరించడంతో ప్రభుత్వానికి రూ.385 కోట్లు ఆదా అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, ఆ శాఖ కమిషనర్ సౌరభ్‌గౌర్, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**సుపరిపాలనకు ఏడాది.. 4న రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు..** సుపరిపాలనకు ఏడాది, రాష్ట్రానికి పట్టిన పీడ విరగడై ఏడాది పేరుతో ఈనెల 4న జనసేన శ్రేణులంతా సంక్రాంతి, దీపావళి పండుగలు ఒకే రోజున చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

పిఠాపురం మండలం కుమారపురంలో జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 4న ఉదయం రంగవల్లుల పోటీలు, సాయంత్రం బాణసంచా కాల్చి ఆ చిత్రాలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు.

# అమ్మకు సాయం అందేనా?

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవానంతరం బాలింతలకు అందజేసే మాతా శిశు సంరక్షణ కిట్ (గతంలో కేసీఆర్ కిట్) పంపిణీ నిలిచిపోయి సరిగ్గా నాలుగేళ్లు అవుతోంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచడం, ప్రసూతి మరణాలను తగ్గించడమే లక్ష్యంగా గత ప్రభుత్వం 'కేసీఆర్ కిట్' పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద ప్రసవానంతరం బాలింతలకు కేసీఆర్ కిట్, నగదు బదిలీ చేసేవారు. ఇవి ఆ తల్లులకు ఎంతగానే ఉపయోగపడేవి. కానీ, 2021 మే నెల నుంచి కేసీఆర్ హయాంలోనే ఈ పథకం అమలు నిలిచిపోయింది. ఆ తర్వాత రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. కేసీఆర్ కిట్ పథకం పేరును ఎంసీహెచ్ కిట్‌గా మార్చింది. ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర అవుతున్నా ఇప్పటికీ పథకం అమలు కావడం లేదు. మరోపక్క, విశ్వసనీయ సమాచారం మేరకు బీఆర్ఎస్ హయంలో కేసీఆర్ కిట్ నగదు బదిలీ కింద రూ.721 కోట్లు బకాయిలు పెట్టింది. వైద్య ఆరోగ్యశాఖ తాజా గణాంకాల ప్రకారం పాత, కొత్త కలిపి ఎంసీహెచ్ కిట్ బకాయిలు రూ.862 కోట్లకు చేరాయి. ఈ నేపథ్యంలో ఎంసీహెచ్ కిట్ పథకం తిరిగి అమలయ్యేనా, అమ్మకు సాయం అందేనా.. అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**కిట్‌లో ఏమిచ్చేవారంటే..** 2017 జూన్ 3న అప్పటి సీఎం కేసీఆర్ ఈ కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రారంభించారు. గతధోరణ, ప్రసవానంతర కాలంలో మహిళలకు ఈ పథకం కింద రూ.12 వేలు, అదే ఆడపిల్ల పుడితే రూ.13 వేల ఆర్థిక సాయం ఇచ్చేవారు. అలాగే ప్రసవ సమయంలో కేసీఆర్ కిట్‌ను అందించేవారు. బాలింతకు, నవజాత శిశువుకు 3 నెలలకు సరిపోయేలా దుస్తులు, సబ్బులు, బేబీ ఆయిల్, పౌడర్, దోమ తెర, న్యాప్‌కిన్లు, డైపర్లు వంటి 16 రకాల వస్తువులు కిట్‌లో ఉండేవి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన వారికే ఈ పథకం వర్తింపజేశారు. అలాగే ఒక మహిళకు రెండు ప్రసవాలకే దీన్ని పరిమితం చేశారు.

**కేంద్ర సాయం తీసుకోని వైనం** రాష్ట్ర ప్రభుత్వం కన్నా ముందే 2017 జనవరి 1న కేంద్రం ప్రధాన మంత్రి మాత ృవందన యోజన (పీఎంఎంవీవై) పేరిట ఇదే తరహా పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద రూ.5 వేల నగదు బదిలీ చేస్తా రు. ఈ పథకం కింద కేంద్రం అన్ని రాష్ట్రాలకు సాయం అందిస్తోంది. అయితే, బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకం కింద వచ్చే నిధులను తీసుకోలేదు. కేంద్ర సాయం తీసుకుంటే వారు సూచించిన పేరునే పథకానికి కచ్చితంగా పెట్టాలి. అందుకు ఇష్టపడని నాటి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం తామే భరిస్తామని చెప్పి కేసీఆర్ కిట్ పథకాన్ని అమలు చేసిం ది. కానీ, పథకం ప్రారంభించిన మూడేళ్ల పది మాసాలకే చేతులెత్తేసింది. నగదు బదిలీని పూర్తిగా నిలిపివేసింది. .

**కొత్త కిట్‌పై కసరత్తు...** ఇక, రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం కేసీఆర్ కిట్ స్థానంలో కొత్త పేరుతో కిట్‌ను ఇవ్వాలని నిర?యించింది. ఆ మేరకు అధికారులు కూడా ప్రతిపాదనలు పంపారు. గత సర్కారు కేసీఆర్ కిట్‌తో పాటు కేసీఆర్ న్యూట్రియంట్ కిట్‌ను కూడా ఇచ్చింది. గర?ణుల్లో రక్తహీనతను తగ్గించేందుకు రెండుసార్లు కిట్ ఇచ్చేవారు. ఆ పథకంలో కోట్ల రూపాయల కుంభకోణం జరగడంతో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే దానిని నిలిపివేసింది. ప్రస్తుతం కేసీఆర్ కిట్, న్యూట్రియంట్ కిట్ రెండూ కలిసి ఉండేలా కొత్త కిట్‌ను వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు డిజైన్ చేశారు. అందుకు సంబంధించి ప్రతిపాదనలను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. అయితే ఆ ఫైల్‌కు సీఎంవో ఆమోదం ఇంకా లభించలేదు. ఇక కేంద్రం ఇచ్చే పీఎంఎంవీవై పథకంలో భాగస్వామి అయి కేంద్రం ఒక్కో గర?ణికి ఇచ్చే రూ.5 వేల సాయాన్ని తీసుకోవాలనే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు వైద్యవర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటంతో కేంద్ర సాయం తప్పకుండా తీసుకునే అవకాశం ఉందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు.

# మూగరోదన.. వినేదెవరు?

దళారులకు విక్రయిస్తుండడంతో అవి జిల్లాలు, రాష్ట్రాలు దాటి కబేళాలకు తరలిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. వాటి రోదన వర?ణాతీతంగా మారింది. క్రమేపీ జిల్లాలో ఏటా పశువుల సంఖ్య తగ్గుముఖం పడుతోంది. ఈ ఏడాది పశు గణన పూర్తయిన తర్వాత 4,56,000 ఆవులు, 46,000 గేదెలు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఓ దశాబ్దం కిందట ఒక్క నియోజకవర్గంలోనే సుమారుగా ఇన్ని ఆవులు, గేదెలు ఉండేవంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం వ్యవసాయంలో యాంత్రీకరణ రావడంతో రైతులకు పశువుల అవసరం లేకుండా పోతోంది. దీంతో చాలామంది పశువులను సంతల్లో విక్రయిస్తున్నారు. వాటిని దళారులు కొనుగోలు చేసి.. కబేళాలకు తరలిస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

**ప్రతీవారం వేల పశువులు..** జిల్లాలో అంపురం, బుదుమూరు, తిలారు సంతలు ప్రముఖంగా ఉన్నాయి. వీటి నుంచి వారానికి 5 నుంచి 8వేల వరకూ ఆవులు ఇతర ప్రాంతాలకు తరలించుకుపోతున్నారని తెలుస్తోంది. కొనుగోలుచేసిన పశువులను గ్రేడింగ్ చేస్తున్నారు. ఆరోగ్యంగా ఉన్నవి ఒక వైపు.. అనారోగ్యంగా ఉన్నవాటిని మరోవైపు విభజిస్తారు. అనారోగ్యంగా ఉన్నవాటిని మన రాష్ట్రంతో పాటు పొరుగున ఉన్న హైదరాబాద్‌కు తరలిస్తారు. ఆరోగ్యంగా ఉన్నవాటిని దక్షిణాది రాష్ట్రాల్లో వివిధ పోర్టులకు తరలించి.. అక్కడ నుంచి విదేశాలకు తరలిస్తున్నట్టు సమాచారం. పోలీసుల నిఘా ఎక్కువ కావడంతో లారీలాంటి ప్రత్యేక వాహనాల్లో రెండు అంతస్తుల్లో వాటిని రూపొందించి పశువుల తరలింపునకు వినియోగిస్తున్నారు. సాధారణంగా 15-20 పట్టే వాహనాల్లో.. 40 నుంచి 50 పశువులను ఎక్కిస్తుంటారు. ఒక్కో వాహనంలో గమ్యస్థానాలకు పశువులు తరలించాలంటే రూ.3లక్షల వరకూ వసూలు చేస్తారు. కేరళ సరిహద్దు ప్రాంతాలకు వెళ్లిన తరువాత క్షేమంగా గమ్యానికి చేరినట్టే. అక్కడ పశువుల రవాణాపై ఎటువంటి ఆంక్షలు ఉండవు.

**విదేశాల్లో డిమాండ్..** పశుమాంసానికి కొన్ని దేశాల్లో విపరీతమైన గిరాకీ. అక్కడ పశుమాంసం విక్రయాలు, వినియోగానికి ఎటువంటి ఆంక్షలు కూడా ఉండవు. దేశీయంగా కిలో పశుమాంసం రూ.250 నుంచి రూ.450 పలుకుతోంది. కానీ అక్కడ మాత్రం రూ.5వేల నుంచి రూ.6 వేలకు విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్రతోపాటు ఒడిశాకు చెందిన పశువులను వధించి పోర్టులు, ఇతరత్రా అక్రమ మార్గాల్లో ఇతర దేశాలకు చేర్చుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్నవారు జిల్లాలో చాలాప్రాంతాల్లో పశువుల కొనుగోలుకు కొంతమంది దళారులను ఏర్పాటు చేసుకున్నట్టు సమాచారం. కొనుగోలుదారుల విషయం అసలు బయటకు తెలియదు. రైతుల రూపంలో గ్రామాల్లోకి వస్తారు. పశువులను కొనుగోలు చేస్తారు. వాటిని రహస్య ప్రాంతాలకు తరలిస్తారు. రాత్రిపూట లారీలు, ఇతర వాహనాల్లో కుక్కి తరలిస్తుంటారు. మరికొందరైతే కంటైనర్లతో రహస్యంగా తరలించుకుపోతున్నారు.

**నిబంధనలు బేఖాతరు..**

పశువుల తరలింపు, రవాణాకు అనుమతిపత్రాలు తప్పనిసరి. సుదూర ప్రాంతాలకు వ్యవసాయ పనుల నిమిత్తం, పాడి అవసరాలకు తరలిస్తున్నామని ధ్రువీకరిస్తూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది నుంచి అనుమతి తీసుకోవాలి. వాహనాల విషయంలో సైతం నిబంధనలు పాటించాలి. పశువులు ఎక్కడానికి, దిగడానికి వాహనాలు అనువుగా ఉండాలి. గాలి, వెలుతురు ఉండేలా చూడాలి. వైద్య కిట్లు వాహనంలో అందుబాటులో ఉండాలి. సుదూర ప్రాంతాలకు తీసుకెళు న్నట్లయితే పశుగ్రాసం ఉంచాలి. అవి నిల్చునే వెసులబాటు ఉండాలి. కానీ ఇవేవీ పాటించిన దాఖాలాలు లేవు. రవాణా విషయంలో కనీసస్థాయిలో కూడా నిబంధనలు పాటించడం లేదు. ఒకే వాహనంలో 40 నుంచి 50 పశువులను కుక్కి తరలిస్తున్నారు. దారిపొడవునా కనీసం వాటికి ఆహారం వేయడం లేదు. దీంతో ఆకలికి, దప్పికతో అలమటించే పశువులు మార్గ మధ్యలో మ ృత్యువాతపడుతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

**ప్రత్యేకంగా ద ృష్టి**

పశువుల అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక ద ృష్టి పెట్టాం. సరిహద్దు ప్రాంతాలపై సైతం నిఘా ఉంచాం. అంతర్ రాష్ట్ర రహదారులతోపాటు గ్రామీణ రోడ్లలో పశువులు తరలించే వాహనాలను తనిఖీ చేస్తున్నాం. అన్నిరకాల అనుమతులు, వ్యవసాయ పనుల నిమిత్తం తరలిస్తున్నారని తేలాక విడిచిపెడుతున్నాం. అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను నిలిపివేస్తున్నాం.

# ఔర్వుడు అనే మహర్షి ఎవరు? ఆయన జీవిత విశేషాలేమిటి?

మంత్రాలయం జూన్01 (పల్లె వెలుగు ప్రతినిధి) భ ృగుని కుమారుడు చ్యవనుడు. చ్యవనుని మఎలీలీగున పుట్టినవాడగుటచే అతడు ఔర్వుడయ్యాడు. ఔర్వుడు చిన్నప్పటి నుంచి తపస్సులో ఉండేవాడు. ఆయన తపశ్శక్తి అనలముగా మారినది. ఆఅగ్ని వలన ఉపద్రవము కలుగునని అతని పితృదేవతలు ఔర్వని చేరి కుమారా నీతపోశ్శక్తిచే జనించిన అగ్నిని సముద్రంలో విడిచి పెట్టు, అది సముద్రమును దహిస్తుంది. లేకపోతే ఉపద్రవములు కలుగును అని చెప్పగా ఔర్వుడు దానిని సముద్రంలో వదిలి పెట్టాడు. అది ఔర్వానలమై గ్ధం ముఖంతో సముద్రజలమును త్రాగింది. అదే బడబానలం తర్వాత ఆయన బ్రహ్మచర్య దీక్ష చేయసాగాడు. అంత దేవతలు, రాక్షసులు ఆమహర్షి వద్దకువెల్లి పెళ్లి చేసుకొని పిల్లల్ని కనమని పలికారు. అందుకు అతడు ఒప్పుకోలేదు. ఔర్వని బ్రహ్మచర్య దీక్షకు ఆశ్చర్యపడి హిరణ్యకశిపుడు శ్రద్ధా భక్తులతో ఆ మహర్షికి నమస్కరించి శిష్యునిగా స్వీకరించమని కోరగా ఒప్పుకొని అతనికి వరాలు ఇచ్చి శత్రుభయం ఉండదని చెప్పిపంపాడు. ఔర్వుడు తన తపో మహిమతో తనమోకాలి నుంచి ఒక కుమార్తెను స ృష్టించాడు. ఆమెకు కందని అని పేరు పెట్టి పెంచాడు. అమె అందముగా ఉండేది కాని కలహప్రియ.యుక్త వయస్సు వచ్చాక ఆమెను దుర్వాసమహర్షి కిచ్చి పెళ్లి చేశాడు. దూర్వాసుడు భార్యతో చక్కగా ఉంటున్నాడు కాని తనకే కోపం ఎక్కువ అనుకుంటే భార్య మరీ కోపిష్టి. కటువుగా మాట్లాడుతుంది. ఉన్న కొద్ది ఆమె బాధ భరించలేక మహర్షి ఆమెను భస్మం చేశాడు. ఆసంగతి ఔర్వునికి తెలిసి వచ్చి అల్లుడ్ని నిందించి అవమానాల పాలౌతావని శపించాడు. అయోధ్యను భాషుడనే రాజు పాలిస్తూండగా వేరే రాజులు దండెత్తి వచ్చి రాజ్యం ఆక్రమించుకున్నారు. భాషుడు నిండు గర?తి పట్టమహిషి అయిన భార్యతో కలిసి ఔర్వని ఆశ్రమంకు వెళ్లాడు. ఆయన ఇంకొక భార్య తనకు గర?రాలేదని పట్ట మహిషికి ఎవరికీ తెలియకుండా విషం పెట్టింది. ఆ సంగతి ఎవరికీ తెలియదు. ఆ విషంతో గర?స్తంభన అయి ఏడు సంవత్సరములు అయిన పురుడు రాలేదు. ఈలోపు రాజు మరణించాడు. పట్టమహిషి సహగమనంకు సిద్ధపడటం వల్ల ఔర్వుడు అమెను వారించాడు.



ఆమె గురువు మాట విని ఉంది. కొంతకాలానికి ఆమెకు మగబిడ్డ కలిగాడు కాని విషంతో సహా పుట్టాడు. ఆసంగతి తెలిసి ఔర్వుడు ఆబిడ్డకు సగరుడని పేరు పెట్టాడు. తల్లీ కొడుకూ ఆశ్రమమంనందే ఉండి సమస్త విద్యలు నేర్చుకొని తల్లివల్ల విషయాలు తెలుసుకొని శత్రువుల మీదకు దండెత్తి అందర్నీ జయించి రాజ్యం పరిపాలించుచున్నాడు. సుమతి, సుకేశి అను కన్యలను పెళ్లి చేసుకున్నాడు. వారి వల్ల సంతానం కలగలేదు. భార్యలను వెంటబెట్టుకొని ఔర్వ మహర్షి దగ్గరకు వచ్చి సంతానం కావాలని ప్రార్థించాడు. గురువు కరుణతో సుకేశికి ఒక కుమారుడు, సుమతికి అరవై మంది పుత్రులు పుట్టారు. సగరుడు సంతోషించి గురువుకు నమస్కరించి తన రాజ్యంకు వెళ్లాడు. సగరుడు చాలా కాలం రాజ్యం చేసి విసిగి గురువును తత్వ బోధన చేయమని అడిగాడు. అనేక విషయములు చెప్పారు. ఔర్వ మహర్షికి తెలియనివి లేవు మేధావి, తపోనిధి, అస్కలిత బ్రహ్మచారి, అందరికీ ఉపకారం చేసేవారు. ఈ చరిత్ర చదవాలి. ఆయన గురించి తెలుసుకోవాలి.

## సేవలు సమాధి చేయడమే విజనా

రేషన్ వాహనాలు, వలంటీర్ల వ్యవహారంపై వైసీపీ అధినేత జగన్ ఎక్స్‌లో స్పందించారు. రేషన్ వాహనాలను నిలిపి వేయడంతో విమర్శలు గుప్పించారు. 'ప్రజల ఇంటికే అందుతున్న సేవలపై మీకు ఎందుకు కక్ష? మళ్లీ ప్రజలకు రేషన్ కష్టాలు ఎందుకు తెస్తున్నారు? ప్రభుత్వ సేవల డోర్ డెలివరీ విధానాన్ని సమాధి చేయడం విజన్ అవుతుందా? రేషన్ డోర్ డెలివరీని రద్దు చేయడం, పేదలను దోపిడీ చేయడానికి మళ్లీ ద్వారాలు తెరిచినట్లు కాదా? 9,260 రేషన్ వాహనాలపై ఆధారపడ్డ దాదాపు 20వేల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కుటుంబాలను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసం?' అని పేర్కొన్నారు. వలంటీర్లను మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నెలకు రూ.10 వేలు ఇస్తామంటూ వలంటీర్లను మీవైపు తిప్పుకొని ఎన్నికల్లో వాడుకొని, అధికారంలోకి వచ్చాక పచ్చి అబద్ధాలు ఆడుతూ వారిని రోడ్డుమీద నిలబెట్టారు. వలంటీర్లుగా పనిచేస్తున్న 2.6 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు.' అని జగన్ ఎక్స్‌లో పేర్కొన్నారు..

## తిరుమలలో వైసీపీ మళ్లీ కుట్రలు మొదలు పెట్టింది

కలియుగ దైవం వెంకటేశ్వరుడి సన్నిధిలో మళ్లీ వైసీపీ కుట్రలు మొదలయ్యాయని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల దర్శన కంపార్ట్‌మెంట్‌లో నిరసన వ్యక్తం చేసిన వ్యక్తి కాకినాడ రూరల్ తిమ్మాపురానికి చెందిన వైసీపీ నాయకుడు బద్దిలి అచ్చారావు అని లోకేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఒక పథకం ప్రకారం అతడితో వైసీపీ పేటీఎం బ్యాచ్ డ్రామా ఆడించి, వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని ఆయన పేర్కొన్నారు. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు నేత ృత్వంలోని పాలకమండలి తిరుమలలో భక్తుల సౌకర్యాలకు పెద్ద పీట వేస్తూ నిరంతరం సేవలు అందిస్తోందని కొనియాడారు. పవిత్ర తిరుమలపై తప్పుడు ప్రచారం చేసే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలకు వెనుకాడబోమని లోకేశ్ హెచ్చరించారు. కాగా, క్యూలైన్లలో నిరసన వ్యక్తం చేసిన సదరు అచ్చారావు శ్రీవారి దర్శనం అనంతరం టీటీడీకి క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. తన వైఖరి పట్ల విచారం వ్యక్తం చేసిన అచ్చారావు తనకు ఆరోగ్యం బాగాలేదని, నిరసన తెలిపితే త్వరగా దర్శనానికి అనుమతిస్తారనే ఉద్దేశంతో టీటీడీకి వ్యతిరేకంగా నినాదాలు చేసినట్లు చెప్పారు. ఇలా చేయడం తప్పేనని అంగీకరించారు. దర్శనానికి ఎంత సమయం పడుతుందో తెలియక ఉద్రేకంతో విచక్షణ కోల్పోయి టీటీడీ పెద్దలను తప్పుబడుతూ నినాదాలు చేశానని ఆయన పేర్కొన్నారు. టీటీడీ ఛైర్మన్, అధికారులకు క్షమాపణ చెబుతున్నానని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను లోకేశ్ ఎక్స్‌లో షేర్ చేశారు.

## జూన్ 5న తెలంగాణ కేబినెట్ సమావేశం

తెలంగాణ ప్రభుత్వం ఈనెల 5న మంత్రివర్గ సమావేశం నిర్వహించనుంది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆదివారం మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు ఇచ్చిన నివేదికపై చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 5న మంత్రివర్గ సమావేశం నిర్వహించనుంది. ఆ కేబినేట్ భేటీలో కీలక అంశాలను చర్చించాలని ఆరోజు మంత్రుల సమావేశంలో నిర?యించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆదివారం మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ 4 అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు. రాజీవ్ యువ వికాస్‌కు దరఖాస్తులు భారీగా వచ్చాయని, అనర్హులకు ఈ పథకం ఇవ్వకూడదని ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర?యించారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర?యం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. దీనిపై కేబినెట్‌లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర?యం తీసుకోనున్నారు.

## సిక్కిం వరదల్లో విజయనగరం తహసీల్దార్

సిక్కిం వరదల్లో చిక్కుకున్న తెలుగు కుటుంబాలను సురక్షితంగా తీసుకొచ్చేందుకు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు నేత ృత్వంలో ప్రత్యేక సహాయక చర్యలు చేపడుతున్నట్లు ఏపీ భవన్ స్పెషల్ కమిషనర్ ఎ.శ్రీకాంత్ తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారిలో విజయనగరం తహసీల్దార్ కూర్మనాథరావు, భార్య ఉమ, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర ఆదేశాలతో, సిక్కింలోని మంగన్ జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా ఇతర అధికారులతో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. సిక్కిం డీజీపీ శ్రీధరరావు బాధితుల సహాయక చర్యల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కొండచరియలు విరిగి పడడంతో రాకపోకలు స్తంభించిపోయాయని, సోమవారం లోపు పునరుద్ధరించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## భారతదేశం సహజమైన అద్భుతాలకు నెలవు.

మంత్రాలయం జూన్01 (పల్లె వెలుగు ప్రతినిధి) ఈభరతమాత నేలపై ఎన్నో అలాంటి వాటిలో ఒకటి క ృష?డి బటర్‌బాల్‌గా పిలిచే వెన్నబంతి. ఇదెక్కడ ఉంది?దాని కథా కమామీషు గురించి సవివరంగా చూద్దామా. తమిళనాడు రాష్ట్రం అదుతేమైన దేవాలయాలకు ప్రసిద్ధి. ఆ దేవాలయ శిల్పకళా సంపద పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయి. ఆరాష్ట్రానికి హ ృదయంగా పిలిచి మహాబలిపురం పురాతన శిల్పకళ, రాతి గుహలు, ఏకశిల నిర్మాణాలకు ప్రసిద్ధిగాంచిన పట్టణం. అక్కడ అన్నింట్లకంటే ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది క ృష?డి బటర్‌బాల్. ఇది మేథావులకు, శాస్త్రవేత్తలకు ఓ పట్టాన అర్థం కానీ చిక్కుప్రశ్నలా మిగిలింది. ఎందుకంటే. యునెస్కోప్రపంచ వారసత్వ గుర్తింపు పొందిన ఈ బండరాయిలాంటి వెన్న ముద్ద 45 డిగ్రీల నిటారు కొండ వాలుపై ఉండటం విశేషం. పైగా ఇది 250 టన్నుల భారీ బండరాయి. అయినా అంత వాలులో ఏదో గమ్ లేదా ఆయస్కాంత మాదిరిగా అతుక్కుపోయినట్లుగా ఉంటుంది. గత 12 వందల ఏళ్లల్లో ఒక్క ఇంచు దాని ప్రదేశం నుంచి కదలకపోడం మరింత ఆశ్చర్యకరమైన అంశం. చెప్పాలంటే అక్కడ గురుత్వాకర్షణ పనిచేస్తుందా అనే సందేహం వస్తుంది. ఎందుకంటే అంత భారీ బండరాయి ఏటావాలుగా ఉన్నవైపు నుంచి అమాంతం పడిపోతుంది. కానీ ఇది మాత్రం ఏదో మ్యాజిక్ చేసినట్లుగా నిలబడి ఉంటుంది. పౌరాణిక ప్రాముఖ్యత. ఈభారీ గ్రానైట్‌రాయి గణేష్ రథం సమీపంలోని ఒక చిన్నకొండ వాలుపై ఉంది. ఇది సుమారు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉంటుంది. హిందూ పురాణాల ప్రకారం. క ృష?డికి ఇష్టమైన వెన్న ముద్ద ఆక ృతిలో ఉంటుంది ఈశిల. అందుకే దీనికి క ృష్ణుడి బటర్ బాల్ లేదా వెన్నబంతి అనే పేరొచ్చింది. ఎందరో కదిలించాలని చూసి పరాజితులయ్యారు. పల్లవ రాజు నరసింహవర్మన్ ఏనుగులతో ఈ గ్రానైట్ బండరాయిని తరలించడానికి ప్రయత్నించాడు. ఒక్కఇంచు కూడా కదపలేక విఫలం అయ్యాడు. అలాగే 1908లో, మద్రాస్ గవర్నర్ ఆర్థర్ లాలీ ?కొండపై ఉన్న బండరాతిని తొలగించేందుకు ప్రయత్నించాడు. ఆయన 42 టన్నులను అవలీలగా లాగే ఏడు ఏనుగులను తీసుకొచ్చాడు, కానీ ఫలితం శూన్యం దాగున్న సైన్స్ క ృష?డి బటర్ బాల్ అనేది ఎక్స్‌ఫోలియేషన్‌కి సంబంధించిన అరుదైన భౌగోళిక సంఘటనగా శాస్త్రవేత్తలు విశ్వసిస్తారు. శతాబ్దాలుగా గాలి, అగ్ని, నీరు తదితరాలేవి దాన్ని కదలించడం లేదా గాట్లు పడటం వంటివి చేయలేక పోయాయి. ఇది గ్నిస్ అనే ప్రత్యేకమైన గ్రానైట్‌తో నిర్మితమైనదని, అందువల్ల ఏది దీని ఆకారాన్ని పాడు చేయలేనంత ద ృఢంగా ఉంటుందని వెల్లడించారు. శిలఆకారం, కొండవాలు మధ్య సహజ ఆకర్షణ అది పడిపోకుండా ప్రత్యేకంగా ఉండటానికి దోహదం చేసిందనేది శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇంకెందుకు ఆలస్యం ఇన్ని ప్రత్యేకతలు కలిగిన ఈక ృష?డివెన్నబంతిని తప్పక సందర్శించండి మరీ.!

## ఉద్యోగుల బదిలీలకు మరోవారం గడువు

ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల గడువును ఈ నెల 9వ తేదీ వరకు పొడిగించారు. ఈమేరకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఇందుకనుగుణంగా అప్పటి వరకు బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంది. జూన్ 10వ తేదీ నుంచి మళ్లీ బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. గత నెల 15వ నుంచి జూన్ 2వ తేదీ వరకు బదిలీలకు ఆర్థికశాఖ అనుమతిచ్చింది. ఆ గడువు జూన్ 2తో ముగుస్తుండటంతో తాజాగా మరో వారం రోజులు పొడిగించారు.

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం







**బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్**
**రేషన్ దుకాణం ను ప్రారంభించిన తహాశీల్దార్ శ్రీనివాసులు**

నందవరం, పల్లె వెలుగు జూన్ 01 నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలోని షాప్ నెంబర్ 1304028 ఈ.రాజశేఖర్ గౌడ్ చౌక ధరల దుకాణంలో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ సరుకుల లభిదారులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తహశీల్దార్ శ్రీనివాసులు,బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక నుంచి పదిహేను రోజులు రేషన్ దుకాణ షాపులు అందుబాటులో ఉంటాయని లబ్ధిదారులు రెండు పూటలా సరుకులు తీసుకోవచ్చు అని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహం 12 గంటల వరకు, సాయంత్రం 4 నుండి రాత్రి 8 వరకు రేషన్ పంపిన చేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 65 సంవత్సరాల నిండిన లబ్ధిదారులకు ఇంటి దగ్గరే రేషన్ సరుకులు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగతి గ్రామ విఆర్ఓ చక్రవర్తి గౌడ్,మాజీ గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్,మాజీ సర్పంచ్ బాలరాజు, ధర్మారెడ్డి,డీలర్ రాజశేఖర్ గౌడ్,సూరేష్,బోడు శీను,క ృష్ణ చిన్న రంగన్న,యూత్ నాయకుడు నవీన్,విద్యార్థి సంఘం నాయకులు అర్జున్, ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో రేషన్ షాపులు ప్రారంభం..





**వృద్ధులకు రేషన్ పంపిణీ చేసిన నాయకులు.**

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గాజులపల్లె, మసీదుపురం, ఆర్ఎస్ గాజులపల్లె గ్రామాల్లో నూతన రేషన్ డీలర్ షాప్‌లను,టీడీపీ నేతలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ షేక్ అస్లాం భాష ప్రారంభించారు. ఆదివారం టీడీపీ నేత మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష ఆధ్వర్యంలో వ ృద్ధులు, వికలాంగుల ఇంటింటికీ వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. సందరరేగా వారు మాట్లాడుతూ.. నూతన రేషన్ దుకాణాన్ని అందుబాటులో ఉన్న వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకుల పంపిణీ చేయాలన్నారు. గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదన్నారు. వీలున్న సమయంలో రేషన్ తెచ్చుకోవచ్చన్నారు. ప్రజలకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని రేషన్ డీలర్ లకు సూచించారు. రేషన్ డీలర్లు మల్లెల. ఎల్జిబేత్ రాణి, మల్లేశ్వరి,నాగలక్ష్మి లు మాట్లాడుతూ. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 తేదీ లోపు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు. 65 ఏళ్లు పైబడిన వ ృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకట లక్ష్మమ్మ, జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున,పాశం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి అవినీతి కాఫీ కేప్ లో బట్టబయలు

**తాసిల్దార్,వీఆర్వో మహేశ్వరరెడ్డి రికార్డులు తారుమారు చేసి పెద్ద మొత్తంలో ముడుపులుముట్టయని ఆరోపణలు..**
**ఆరోపలపై సిట్టింగ్ జడ్జితో విచారం జరిపించాలి.**
**అవినీతికి పాల్పడుతున్న గోపవరం తాసిల్దారు త్రిభువన్ రెడ్డిని విఆర్ఓ మహేశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి. సిపిఐ డిమాండ్....**



బద్వేల్ జూన్ 01పల్లె వెలుగు : స్థానిక భారత కమ్యూనిస్టు.సిపిఐ జే వి భవనం నందు. భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గం లో గోపవరం తాసిల్దార్ కార్యాలయంలో అనేక అవినీతి చోటు చేసుకున్నదని ఎస్జీవోలకు కేటాయించిన ప్లాట్ల సైతం నకిలీ పట్టాలతో ఎన్ఓసిలిస్తూ లబ్ధిదారులను గందరగోళానికి గురిచేస్తున్న గోపవరం తాసిల్దార్ త్రిభూ వన్ రెడ్డిని వీఆర్వో మహేశ్వరరెడ్డిని తక్షణం సస్పెండ్. చేయాలని ఆయన డిమాండ్ చేశారు నకిలీ పట్టాలకు కేంద్రంగా మారిన గోపవరం ఎమ్మార్వో కార్యాలయం నేడు బజారునబడి టీ బంకుల దగ్గర ఈ హబ్బులను అవినీతి కార్యాలయంగా ఎన్నుకొని పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఈ అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ ఏరియా కార్యవర్గ సభ్యులు పీవీ రమణ పట్టణ సమితి నాయకులు సుధాకర్ రమణ రమణయ్య నాగసుబ్బయ్య రామ సుబ్బారెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌక దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ.

**రేషన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక టిడిపి నాయకులు**



మర్రిపాడు జూన్ 01 పల్లె వెలుగు : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా మాత్రమే పంపిణీ చెయాలనే ప్రభుత్వం నిర?యం తో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో ఖాదర్ పూర్ గ్రామంలో డీలర్ తో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు స్థానిక టిడిపి నాయకులు అన్నవరపు నారాయణ రెడ్డి అన్నవరపు శ్రీకాంత్ కుమార్ రెడ్డి నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.యఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ డీలర్ల ద్వారా ఆదివారాలు, సెలవు దినాలతోసహా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 15 రోజులపాటు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కార్డుదారులకు పంపిణీ చేస్తామన్నారు. పోర్టబిలిటీ సౌకర్యంఅందుబాటులో ఉన్నందున, కార్డుదారులు తమకు సమీపంలోని ఏ రేషన్ షాప్ నుండైనా సరుకులుపొందవచ్చని, ఈ సౌకర్యాన్ని రైస్ కార్డుదారులందరూసద్వినియోగం చేసుకోవచ్చని టిడిపి నాయకులు తెలిపారు.



# పేదల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం



**ఎమ్మెల్యే బుడ్డా**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు : పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పని చేస్తూ ఉందని శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. పాత పద్ధతిలోనే రేషన్ సరుకుల పంపిణీని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఆత్మకూరు పట్టణంలోని కొత్తపేట పెద్ద బజార్ గాంధీ పార్క్ ఏరియాలో రేషన్ షాపుల ద్వారా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రజలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. వైయస్సార్ ప్రభుత్వ హయాంలో ప్రజా పంపిణీ వ్యవస్థ భ్రష్టు పట్టిందని దాన్ని ద ృష్టిలో పెట్టుకుని పాత పద్ధతులలోనే డీలర్ల ద్వారా రేషన్ పంపిణీకి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు. వ ృద్ధులు దివ్యాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎమ్మెల్యే బుడ్డ రేషన్ పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వాన్నిదని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పేదల సంక్షేమం కొరకు క ృషి చేస్తుంటే వైసీపీ నాయకులు వెన్నుపోటు దినోత్సవం అంటూ సిగ్గు లేకుండా ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. ఐదేళ్లలో మీరేం చేశారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో మేమేం చేసాము తాము చర్చకు సిద్ధం అని ఈ విషయంలో శిల్పా చక్రపాణి చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ప్రజలు నమ్మి వైయస్సార్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు వెన్నుపోటు పొడిచింది మీరే కాబట్టి అందుకే ప్రజలు మిమ్మల్ని ఘోరంగా ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారు అని అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను దోచుకున్న ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఎప్పుడు జైలుకు పంపుతారా అని తొందరపడుతున్న శిల్పా చక్రపాణి.. నీ పేరు రెడ్ బుక్ లో ఉంది త్వరలో నీకు జైలు తప్పదు అంటూ ఎమ్మెల్యే హెచ్చరించారు.

# దేవులపల్లి రమేశ్ కు ప్రశంసలు



నంగునూర్, సిద్దిపేట జూన్ 01: తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో దాశరథి సాహిత్య సమాలోచన 29 లో భాగంగా "దాశరథి కవిత్వం- అలంకారిత" విశ్లేషణపై తెలంగాణ విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ, డాక్టర్,లక్ష్మణ చక్రవర్తి సహాయ ఆచార్యులు, చేసిన ఉపన్యాసంలో పాల్గొన్న మహాత్మ జ్యోతిబా పులే గురుకుల పాఠశాల, తెలుగు అతిథి ఉపాధ్యాయుడు, దేవులపల్లి రమేశ్ ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ, కార్యదర్శి డాక్టర్, నామోజు బాలాచారి, తెలుగు భాష చైతన్య సమితి, అధ్యక్షులు పి. బడే సాబ్, ఆత్మీయ అతిథి, జల్దా విశ్వనాధ్ కుమార్, డా,ఎడ్ల కల్లేష్, అభినందిస్తూ అంతర్జాలం ద్వారా పంపిన ప్రశంస పత్రాన్ని కవి, రచయిత దేవులపల్లి రమేశ్, అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు మేధావులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 19 వార్డ్ ఇంచార్జ్ షేక్ మున్నా పుట్టినరోజు వేడుకలు.





పల్లె వెలుగు నంద్యాల నంద్యాల తెలుగుదేశం పార్టీ 19 వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మున్నా పుట్టినరోజు వేడుకలు పొన్నాపురం మరియు పొన్నాపురం కాలనీ లో ఉన్న నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా షేక్ మున్నా మాట్లాడుతూ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆశీస్సులతో , యువ నాయకులు ఫిరోజ్ , ఫయాజ్ సహకారంతో ప్రజలందరి మధ్యలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి ఎల్లవేళలా తోడుంటానని తెలిపారు . ప్రజలకి ఏదైనా సమస్య వస్తే మంత్రివర్యులు అదేవిధంగా యువ నాయకులు మనకు తోడుగా ఉన్నారని ఎవరు ఆధైర్యపడొద్దు అని ప్రజలకు హామీ ఇచ్చారు . అలాగే ఈరోజు నా పుట్టినరోజు సందరరేగా మీరు చూపిన ఆధార అభిమానాలు మరువలేనని ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ సందరరేగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ షేక్ మున్నా తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ రాష్ట్ర , జిల్లా పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ తెలుగుదేశం పార్టీ అభివ ృద్ధిలో తన వంతు ప్రాధాన్యత పోషిస్తున్న సందరరేగా తెలుగుదేశం పార్టీ మున్నా ని ఎల్లవేళలా గౌరవిస్తుందన్నారు. అలాగే మున్నా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు .

ఈ కార్యక్రమంలో 38 వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు , 15 వార్డు టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , 15 వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ , 8 వార్డు టిడిపి నాయకులు సుబ్రి మరియు పొన్నాపురం , పొన్నాపురం కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతల గ్రామంలో సీతారామ వారి కల్యాణ మహోత్సవం..



మర్రిపాడు జూన్ 01పల్లె వెలుగు : సీతారాములవారి తిరుణాలలో భాగంగా నూతల గ్రామంలో శనివారం రాత్రి సీతారాముల వారి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సీతాలమ్మ తల్లికి పొంగళ్లు నిర్వహించి తదుపరి శనివారం నాడు యాగశాలలో వేదమంత్రాలు నడుమ హోమం నిర్వహించి తదుపరి సోమల శ్రీనివాసులు రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం భక్తులందరికీ నిర్వహించడం జరిగింది.

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభించిన 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలో చౌక బియ్యం పక్కదారి పట్టకుండా ప్రజల కోరిక మేరకు మరల చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా పేర్కొన్నారు. ఈ సందరరేగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం పోన్నాపురం మరియు పొన్నాపురం కాలనీలోని చౌక ధరల దుకాణలను 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా పునః ప్రారంభించి కార్డుదారులకు 5 కిలోల బియ్యము, చక్కెర పంపిణీ చేశారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇండ్లకు వెళ్లి రేషన్ బియ్యాన్ని ఇస్తామని తెలిపారు . ఈ సందరరేగా 19 వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మున్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చక్కని పరిపాలన అందించేందుకు క ృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజా పంపిణీ వ్యవస్థ పైన ప్రత్యేక శ్రద్ధ వహించారని, ప్రజల నుండి చాలా విన్నపాలు వచ్చిన మీదట అవన్నీ గమనించి మరల చౌక ధరల దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నిర?యం తీసుకున్నారన్నారు. ఆ నిర?యం మేరకు జూన్ 1వ తేదీ నుండి వినియోగదారులకు చౌక దుకాణాల వద్ద బియ్యం తదితర సరుకులు పంపిణీ చేసే ఏర్పాటు చేశామన్నారు. గతంలో బియ్యం మొత్తం పక్కదారి పడుతుండేదని, చౌక దుకాణాల్లో ఉంటే తాము ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే అవకాశం ఉండేదని ఎండియు వాహనాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి అన్ని రకాలుగా నష్టపోతున్నామని, అలాగే రేషన్ బియ్యం అక్రమంగా ఏవిధంగా తరలిపోయిందో మనమందరం చూసామన్నారు. చౌక బియ్యాన్ని ఒక పెద్ద స్కామ్ గా చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక నిర?యం తీసుకొని ప్రతినెల 15 వ తేదీలోగా ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రజలు సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు.



ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు దగ్గరలో ఉన్న చౌక దుకాణానికి పోయి సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం చొప్పున ప్రభుత్వం ఇస్తుందన్నారు. అర కిలో పంచదార 17 రూపాయలకు, కిలో కందిపప్పు 67 రూపాయలకు అందిస్తున్నామన్నారు. గతంలో చౌక దుకాణాల డీలర్లు కూడా చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అలాగే 65 సంవత్సరాలు దాటిన వ ృద్ధులకు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి సరుకులను వారి ఇంటి వద్దకే డీలర్ తీసుకొని వచ్చి అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 38 వ వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు , 15 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు మరియు పొన్నాపురం , పొన్నాపురం కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనముగా నంద్యాల వైఎస్ఆర్సిపి బుల్లి మున్నయ్య పుట్టినరోజు వేడుకలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల ఒకటే వార్డు బుల్లి మున్నయ్య ఈరోజు ఒకటో వార్డులో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం అయినది. మంచి తనానికి మారుపేరు చిన్న పిల్లవాడు కూడా సాయం అడుగుతే చేసే గుణం మునయ్య ఆపద అంటే అర్ధ రాత్రి పలికే వ్యక్తి మున్నయ్య వారికి మరెన్నోపుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ ఒకటో వార్డు ప్రజలు ముఖ్య నాయకులు సీఎం తిమ్మరాజు, విజయకుమార్, ఆకుమల్ల బాబు, బుల్లి నాగార్జున, నాగ స్వామి, రాబిన్ తదితర నాయకులు పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర?యించడం అయినది.

## రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభం

### తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి మణి





చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 1 : కుప్ప మండలం, చెక్కునత్తం పంచాయతీలో అడవి ములకలపల్లి, చెక్కునత్తం గ్రామాల్లోని ప్రభుత్వ రేషన్ షాప్ లో ఆదివారం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి పునః ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల కోరిక మేరకు మరల చౌక దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చెక్కునత్తం పంచాయితీలోని ప్రజలందరూ రేషన్ షాపులోనే రేషన్ బియ్యం తీసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, మునిరత్నం, తిమ్మప్ప, బాలు, గణేష్, మాదేశ్, డీలర్లు యువరాణి, రామచంద్ర పాల్గొన్నారు.

## బలిజ, కాపు సేవాసమితి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అవార్డుల అందజేత.



### కాపు సేవాసమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న రావుస్ మహిళా కళాశాల నందు పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో 550, 950 పై మార్కులు సాధించిన 90 మంది విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు, మెమెంటో, సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందని బలిజ, కాపు సేవాసమితి వ్యవస్థాపకులు దండే దస్తగిరి తెలిపారు. ఈ సందరరేగా దండే దస్తగిరి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరముల నుంచి దాతల సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతిభ పురస్కార అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. బలిజ, కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట్ నరేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమానికి జంబులన్న ట్రస్టు ద్వారా అమ్మాయిలకు వర్ధం శెట్టి రాజారామ్, విద్యావతి దంపతుల సహాయ సహకారాలు, అబ్బాయిలకు సీనియర్ అడ్వకేట్ వేదుర్ల రామచంద్రరావు, మెమెంటోలకు మాజీ కౌన్సిలర్ పడకండ్ల సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ కూరాకు రవి, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య, ఎం సి కొండయ్య సహాయ సహకారాలతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు బలిజకాపు సేవా సమితి తరపున నిర్వహిస్తామని తెలిపారు. సీనియర్ అడ్వకేట్ వేదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకుంటూ, ఇలాంటి కార్యక్రమాలను ఉపయోగించుకుంటూ రాబోయే రోజులలో మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, బలిజ కాపు సేవ సమితి ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న దండే దస్తగిరికి మా పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. జంబులన్న ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరము బలిజ, కాపు సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి అమ్మాయిలకు మా ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహము అందజేయడం జరుగుతుందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెరిగి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత



స్థానాలకు చేరుకుంటారని జంబులన్న ట్రస్ట్ చైర్మన్ విద్యావతి, రాజారామ్ దంపతులు తెలిపారు. మాజీ కౌన్సిలర్ కూరాకు రవి, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ సుంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే రోజులలో చదువు పట్ల శ్రద్ధ వహిస్తూ సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ, మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు కొప్పుల సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు కాశిగారు శీను, సహాయ కార్యదర్శి పత్తి రాజశేఖర్, ఆదినారాయణ, బాలాకాడమీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం జి వి రవీంద్రనాథ్, పసుపులేటి జనార్ధన్, రమణయ్య, కవి కొప్పుల ప్రసాద్, డాక్టర్ రామచంద్ర, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరపడం జరిగింది.

## భూమికి ఆరోగ్యం పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెంపు



పల్లె వెలుగు వెలుగోడు: మండలంలోని రేగడగూడూరు, అబ్దుల్లాపురం గ్రామాలలో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోధన మండలి సంయుక్త ఆధ్వర్యంలో క ృషి విజ్ఞాన కేంద్రం (యాగంటిపల్లె) ఆధ్వర్యంలో “వికసిత క ృషి సంకల్ప అభియాన్” నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త బాలరాజు, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ రైతులకు మన్నె మేలుజెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, పచ్చిరొట్ట పంటలు మరియు జీవ నియంత్రణ పద్ధతులు పాటించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు.

**ప్రధాన అంశాలు:** ఖరీఫ్ సీజన్‌కు ముందు చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై అవగాహన

భూసారా ఆధారిత ఎరువుల వినియోగం, సరైన మోతాదుల సూచన , నాణ్యమైన విత్తనాల వాడకం, విత్తన శుద్ధి, సస్యరక్షణ చర్యలపై శిక్షణ , ఉద్యాన పంటల యాజమాన్యంపై మార్గదర్శకత , పశు పోషణ అభివ ృద్ధిపై సూచనలు ఈ కార్యక్రమంలో ఐసిఏఆర్ చిరుధాన్య పరిశోధన శాస్త్రవేత్త డా. శ్రీనివాస్, విస్తరణ సిబ్బంది అప్సర్, లక్ష్మీ ప్రసన్న, ప్రక ృతి వ్యవసాయ నిపుణులు భాషా, నాగేంద్ర పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





ఆళ్లగడ్డ ప్రతినిధి. జూన్ 01. పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సూచనల మేరకు శిరివెళ్ల,సంజామల పోలీసు స్టేషన్ ల పరిదులలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవిందపల్లి ఫ్యాక్షన్ గ్రామం నందు శిరివెళ్ల ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు చిన్న పీరయ్య , రుద్రవరం సబ్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మరియు స్థానిక పోలీసులు క్యుఆర్ట్ సిబ్బంది సహకారంతో నేటి తెల్లవారుజామున బ ృందాలుగా ఏర్పడి కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిల్ లను 02 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆదివారం తెల్లవారుజామున సంజామల పోలీస్ స్టేషన్ పరిధిలోని పొలిటికల్ సెన్సిటివ్ గ్రామం గిద్దలూరు నందు సంజామల సబ్- ఇన్స్పెక్టర్లు రమణయ్య మరియు రేవనూరు సబ్ ఇన్స్పెక్టర్ భూపాలుడు ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహాయంతో బ ృందాలుగా ఏర్పడి కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది ఈ సందరరేగా సరైన ధ్రువపత్రాలు లేని 12 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.పాత నేరస్తులు, రౌడీషీటర్స్ , నేర చరిత్ర గలవారు, అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేశారు. అనంతరం పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.రెండు పోలీసు స్టేషన్ ల పరిదులలో సరైన వాహన పత్రాలు సరిగా లేని 22 మోటార్ సైకల్లు 02 ఆటొలు స్వాధీనం చేసుకున్నారు.ఈ సంధరరేగా పోలీసు అదికారులు గ్రామంలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలలో ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా అందరూ ఐకమత్యంతో జీవించాలని, ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీస్ వారిని సంప్రదించాలని,నేరాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని,ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.





## శీర్షిక: జయకేతనం



తెలంగాణ సాధన, ఉద్యమ జ్వాల, త్యాగాల తీరంలో చరిత్ర జాగ ృత జ్వాల. రైతు రణనాదం, యువత ఉరుము, స్వాతంత్ర్య కాంక్షలో జనం గుండె గర్జన ధ్వని. అమరుల ఆశలు, రక్త సమర రాగం, మట్టిలో మమతలు, జాతి జీవన గీతం. విజయ కేతనం, స్వరాజ్య రాగం, తెలంగాణ గర్జన, నీతి నిరంతర గానం. సంఘర్ష సౌరభం, స్వప్న సఫల రంగం, ఐక్యత బలంతో జాతి విజయ తాకిదం. తెలంగాణ కలలు, ఆశల సౌమ్య సుమం, నవయుగ రాగంలో జన జీవన ధ్వని. బలిదాన బలమై, జనగీత రాగం, సమ్మె నిరసనల స్వాతంత్ర్య సౌరభం. కులమత గోడలు కూల్చిన కాంతి కిరణం, ఐక్యత ఉద్యమం, జాతి ఆత్మ గర్జనం. ఫలించిన స్వప్నం, త్యాగ సాక్ష్య గాథం, నా తెలంగాణా, నీవే జయకేతనం!. రాము కోలా.దెందుకూరు ఖమ్మం.

## పద్మశాలి సంఘం విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభకు పట్టాభిషేకం

నంద్యాల ప్రతినిధి. జూన్ 01. (పల్లె వెలుగు ):నంద్యాలలోని భద్రావతి భావన ఎళీళీషి దేవాలయ కళ్యాణ మండపం లో ఆదివారం కర్నూలు ఉమ్మడి జిల్లా పద్మశాలి సంఘం ప్రతిభకు పట్టాభిషేకం నిర్వహించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు మొదటి బహుమతి కింద పదివేల రూపాయలు, రెండవ బహుమతి కింద 7500 , మూడవ బహుమతి కింద 5000 రూపాయలు మరియు కన్సోలేషన్ బహుమతి కింద ప్రతి ఒక్కరికి 2000 రూపాయలు ప్రశంసా పత్రాలు మెమొంటోలు 110 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ఉడత వెంకటబసవ రావు,రాయలసీమ ప్రాంతీయ పద్మశాలియ సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మీనారాయణ పాల్గొనడం జరిగినది. సభాధ్యక్షులు భీమన పల్లె వెంకట సుబ్బయ్య పద్మశాలి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా దాతల సహాయ సహకారాలతో ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ,ఈ సంవత్సరం 110 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగిందన్నారు.రాయలసీమ వైస్ ఛాన్స్ లర్ వెంకట బసవరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సాహంగా చదివి ఉన్నత పదవులను అధిరోహించాలని సూచించారు. రాయలసీమ సంఘం అధ్యక్షులు కొంకతి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకొని చదువులో ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్, నాయకులు వెంకట రామయ్య ,సాదు సూర్యనారాయణ , సిరిశాల రామచంద్రుడు , చింతలపల్లె వాసు, చెన్నా వెంకటేశ్వర్లు, సింగరి సురేష్ ,సోమా బ్రహ్మానందం గుర్రం క ృష?వేణి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



## టర్కీలో పోలీసుల అదుపులో భారత యూట్యూబర్!

టర్కీ మహిళలను కించపరుస్తూ, వారిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను ఓ భారతీయ కంటెంట్ క్రియేటర్‌ను టర్కీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. 'మాలిక్ స్వాష్‌బక్లర్' పేరుతో తన యూట్యూబ్ ఛానెల్‌లో వీడియోలు పోస్ట్ చేసే మాలిక్ ఎస్‌డీ ఖాన్ అనే యువకుడు తన వ్యాఖ్యలతో చిక్కుల్లో పడ్డాడు. స్థానిక మహిళలను ఉద్దేశించి అతడు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. మాలిక్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పోస్ట్ చేసిన కొన్ని వీడియోలలో టర్కీ మహిళల పట్ల లైంగికంగా అసభ్యకరమైన భాషను ఉపయోగించాడు. హిందీలో మాట్లాడుతున్నందున స్థానికులకు తన మాటలు అర్థం కావని భావించిన మాలిక్, మహిళలను ఉద్దేశించి అత్యాచార బెదిరింపులకు కూడా పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఈ వివాదం ముదరడంతో మాలిక్ తన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను తొలగించినప్పటికీ, అతడు మాట్లాడిన వీడియోలకు సంబంధించిన కొన్ని క్లిప్‌లు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి.

ఒక వీడియో క్లిప్‌లో, మాలిక్ ఒక మహిళను ఉద్దేశించి “మాల్” (అభ్యంతరకరమైన పదం) అని వ్యాఖ్యానించడం కనిపించింది. మరో వీడియోలో, తన టర్కిష్ గైడ్‌పై రాత్రి సమయంలో లైంగిక దాడి చేయాలా అని ప్రేక్షకులను అడగడం గమనార్హం. ఇంకో వీడియోలో, మాలిక్ ఒక టర్కీ దుకాణంలోకి ప్రవేశించి, అక్కడ భారతీయ జెండా ఎందుకు ప్రదర్శించడం లేదని ప్రశ్నిస్తూ, దుకాణదారుడిపై అసభ్య పదజాలంతో దూషణలకు దిగినట్లు తెలుస్తోంది.

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభం



నంద్యాల ప్రతినిధి. జూన్ 01. పల్లె వెలుగు ):నంద్యాల ... చౌక బియ్యం పక్కదారి పట్టకుండా ప్రజల కోరిక మేరకు మరల చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం పోన్నాపురం మరియు పొన్నాపురం కాలనీలోని చౌక ధరల దుకాణలను 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా పునః ప్రారంభించి కార్డుదారులకు 5 కిలోల బియ్యము, చక్కెర పంపిణీ చేశారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇండ్లకు వెళ్లి రేషన్ బియ్యాన్ని ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 19 వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మున్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చక్కని పరిపాలన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజా పంపిణీ వ్యవస్థ పైన ప్రత్యేక శ్రద్ధ వహించారని, ప్రజల నుండి చాలా విన్నపాలు వచ్చిన మీదట అవన్నీ గమనించి మరల చౌక ధరల దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నిర?యం తీసుకున్నారన్నారు. ఆ నిర?యం మేరకు జూన్ 1వ తేదీ నుండి వినియోగదారులకు చౌక దుకాణాల వద్ద బియ్యం తదితర సరుకులు పంపిణీ చేసే ఏర్పాటు చేశామన్నారు గతంలో బియ్యం మొత్తం పక్కదారి పడుతుండేదని, చౌక దుకాణాల్లో ఉంటే తాము ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే అవకాశం ఉండేదని ఎండియు వాహనాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి అన్ని రకాలుగా నష్టపోతున్నామని, అలాగే రేషన్ బియ్యం అక్రమంగా ఏవిధంగా తరలిపోయిందో మనమందరం చూసామన్నారు. చౌక బియ్యాన్ని ఒక పెద్ద స్కామ్ గా చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక నిర?యం తీసుకొని ప్రతినెల 15 వ తేదీలోగా ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రజలు సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు



మరల సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు దగ్గరలో ఉన్న చౌక దుకాణానికి పోయి సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం చొప్పున ప్రభుత్వం ఇస్తుందన్నారు. అర కిలో పంచదార 17 రూపాయలకు, కిలో కందిపప్పు 67 రూపాయలకు అందిస్తున్నామన్నారు గతంలో చౌక దుకాణాల డీలర్లు కూడా చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అలాగే 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి సరుకులను వారి ఇంటి వద్దకే డీలర్ తీసుకొని వచ్చి అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 38 వ వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు , 15 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు మరియు పొన్నాపురం , పొన్నాపురం కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ ప్రారంభించిన మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి



శిరివెళ్ళ(పల్లె వెలుగు ) సిరివెళ్ల మండలం పరిధిలోనికామినేని పల్లె గ్రామంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు డీలర్ షాపు దగ్గర ఒకటవ తారీఖున బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి, మోహన్ రావు , సిరిగిరి నారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్ ఇతర టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# బాధ్యతలు చేపట్టిన హెచ్ఎం

## ఘన సన్మానం చేసిన స్కూల్ చైర్మన్



శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా గోవిందరాజ పదవి బాధ్యతలు జూన్ 1 ఆదివారం నాడుచేపట్టారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయుల వారిని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ తహేరా మరియు జనసేన పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రముఖులు అయినటువంటి పటాన్ షరీఫ్ ఖాన్, పటాన్ ఇబ్రహీంఖాన్, మాలిబాషా ఖాన్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటాన్ ఇబ్రహీం ఖాన్ ,పటాన్ షరీఫ్ ఖాన్ మాట్లాడుతూ శిరివెళ్ల మండల కేంద్రంలో అత్యధిక విద్యార్థిని విద్యార్థుల సంఖ్య ఉన్నటువంటి జిల్లా పరిషత్ హై స్కూల్ కు ప్రధానో పాధ్యాయులుగా సీనియర్ ఉపాధ్యాయుల నియామకం జరగడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యా బోధనలో, పాఠశాల మౌలిక వసతుల కల్పనలో, మధ్యాహ్న భోజన పథకంలో హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాల కల్పనలో పెద్దపీట వేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల వారికి పూలమాలవేసి పట్టు శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగిందని పటాన్ ఇబ్రహీంఖాన్ తెలియజేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యాభ్యాసం చేసి ఎంతోమంది ప్రయోజకులుగా భావి భారత మంచి పౌరులుగా ఎదిగారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కోసిగి మండలం వందగల్లు గ్రామ హై స్కూల్ నుండి బదిలీపై శిరివెళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ కు గోవిందరాజ బాధ్యతలు చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల. ఈ నెల 2వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని "%ఎవవనిశీయఖఎ.ఖజూ.స్త్రశీజ.అఅ%" వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న నంద్యాల జిల్లా పోలీసులు .

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశాలు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నంద్యాల బార్ కౌన్సిల్ అధ్యక్షుడు,సీనియర్ అడ్వొకేట్ కె.హుస్సైన్ బాషా ని ఘనంగా సన్మానించిన నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక క్రాంతి రేఖ గ్రంథాలయంలో నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్, మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవ అధ్యక్షులు ఎస్ ఎండి అబులైస్ మరియు అబ్దుల్ సమద్ ల సారధ్యంలో నంద్యాల బార్ కౌన్సిల్ అధ్యక్షుడిగా నంద్యాల చరిత్రలో తొలిసారిగా ఒక ముస్లిం మైనార్టీ ఎన్నుకోబడినందుకు %-- ఒక గౌరవప్రదమైన మరియు చారిత్రకమైన ఈ ఘట్టాన్ని గుర్తుగా న్యాయానికి వారు కలిగించిన దీర్ఘకాలిక నిబద్ధతకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తు గా నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవ న్యాయ సలహాదారుగా చూపించిన సారధ్యానికి, మరియు వక్ఫ్ బోర్డు సభ్యునిగా సమాజానికి అందించిన విలువైన సేవలకు గుర్తుగా వారి గౌరవార్థం ఘనంగా సన్మానిస్తూ జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా హుసేన్ బాషా మాట్లాడుతూ, వారి ఎన్నికకు కుల మతాలకు అతీతంగా సహకరించిన న్యాయవాదు లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల ముస్లిం జేఏసీ సారధ్యం లో ఏర్పాటు చేయబోయే లీగల్ సెల్ కు తాను సహకరిస్తానని హామీ ఇచ్చారు. నంద్యాల ముస్లిం జేఏసీ నిర్వహిస్తున్నా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ మస్తాన్, సిపిఐ బాబా ఫక్రుద్దీన్, ఎస్పి బాషా, ఎస్డిపిఐ మజీద్, ఏఐఎంఐఎం అయ్యూబ్, కోహినూర్ మహబూబ్ బాషా, దాయి అలీ, మహబూబ్ కరీం, అసదుల్లా మియా, నయీమ్, గులాబ్, అష్రాఫ్, ఖలందర్, మోలాన రఫీ సిరాజీ, హాఫీజ్ ఇషాక్ ,హాఫీజ్ అర్షద్, కుద్దుస్ అలిసార్ పలువురు ఇమాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖదికారులు అర్హత పరీక్ష నిర్వహిస్తున్న వైనం

## పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న





కడప పల్లె వెలుగు ప్రతినిధి జూన్ 1 కడప,అన్నమయ్య జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యములు పాఠశాల విద్యాశాఖ నిబంధనలు విరుద్ధంగా విచ్చలవిడిగా అక్రమంగా అడ్మిషన్స్ నిర్వహించారని పలు మార్లు విద్యాశాఖధికారులుకు పిర్యాదు చేసిన వారికే వత్తాసు పలుకుతున్నారని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న ఆరోపించారు. ఆదివారం నగరంలోని పిడియస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాల యంలో మాట్లాడుతూ...కడప నగరం,ప్రొద్దుటూరు, పులివెందుల,బద్వేల్, రాయచోటి, రైల్వేకోడూరు, మదనపల్లి ప్రాంతాల్లో వున్నా కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు పాఠశాలలు ప్రారంభం కాకమునుపే ఇప్పటికే 60 శాతం అడ్మిషన్స్ పూర్తి చేశారని, అడ్మిన్ కు వచ్చే విద్యార్థి చేత నిబంధనలుకు విరుద్ధంగా అడ్మిషన్ టెస్ట్ లు నిర్వహిస్తున్నారని, కేవలం నర్సరీకే 30 వేల రూపాయలు నుండి 40 వేల రూపాయలు వరకు తల్లిదండ్రుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని అదేవిధంగా పలు పాఠశాలలు సిబిఎస్ఈ సిలబస్ లేనపప్పటికీ ఉన్నట్లు ప్రచారం నిర్వహిస్తున్నారని,గుర్తింపు లేని పాఠశాల వివరాలు విద్యాశాఖ అధికారులు పత్రికలకు తెలియచేయాలన్నారు. కావున ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు ఉమ్మడి జిల్లా నాయకులు అఖిల్ నాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు : ఇంటింటికి తిరిగి వాహనాల ద్వారా వినియోగదారులకు వైఎస్ఆర్ ప్రభుత్వం చేపట్టిన నిత్యవసరాల పంపిణీ విధానానికి మంగళం పాడింది. జూన్ 1 నుండి చౌక దుకాణాల ద్వారా ప్రజలకు నిత్యావసరాల వస్తువులు అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర?యించి ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది. వైయస్సార్ ప్రభుత్వం హయాంలో వినియోగదారులకు నిత్యావసర వస్తువులు సక్రమంగా అందలేదని ఇష్టం వచ్చిన సమయంలో వాహనాలు వచ్చి వినియోగదారులకు బియ్యం సరఫరా చేస్తూ ఉన్నారని ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారానికి కూటమి ప్రభుత్వం సృష్టి చెప్పింది. ఆదివారం నాటి నుండి బండి ఆత్మకూరు మండలంలో నిత్యవసర వస్తువులు చౌక దుకాణాల ద్వారా పంపిణీ ప్రారంభించారు. బండి ఆత్మకూరు తో పాటు పెద్ద దేవలాపురం, భోజనం, సంత జూటూరు నారాయణపురం, చిన్నదేవులాపురం, పరమటూరు, లింగాపురం జిని పాలెం సింగవరం, సోమయాజుల పల్లె, ఏ కోడూరు, బి కోడూరు ఈర్నపాడు కడమల కాలువ, వెంగళరెడ్డిపేట, కాకునూరు, ఎర్రగుంట్ల గ్రామాలలో చౌక దుకాణాలను ప్రారంభించి ప్రజలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కి చెందిన నాయకులు మినహాయించి అధికారులు ఎవరు కూడా ఈ పంపిణీలో పాల్గొనక పోవడం విశేషం. ఈనెల 1 నుండి 15వ తేదీ వరకు ప్రజలకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర?యించింది. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కచ్చితంగా ప్రజలకు నిత్యాసర వస్తువులను పంపిణీ చేయాలని కూడా ఆదేశించింది. ప్రస్తుతం బియ్యంతో పాటు జొన్నలు చక్కెర లను ప్రజలకు పంపిణీ చేస్తూ ఉన్నారు. మండలంలో దాదాపు 15వేల పంతొమ్మిది వందల ఎనభై గాకా బియ్యం కార్డులు ఉండగా మండలంలో 45 మంది డీలర్లు ఉన్నారు. ప్రస్తుతం చౌక దుకాణాల ద్వారా నిత్యవసర వస్తువులు ప్రజలకు సక్రమంగా అందుతాయి అని ప్రజలు భావిస్తున్నారు.



# వెలుగోడులో రేషన్ షాప్ల ప్రారంభోత్సవం



పల్లె వెలుగు వెలుగోడు: శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం వెలుగోడు పట్టణంలోని అన్ని రేషన్ షాప్లు ఘనంగా ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అన్నారపు శేషిరెడ్డి పాల్గొని షాప్లను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అందరికీ చేరవేయాలనే లక్ష్యంతో రేషన్ షాప్ల ప్రారంభం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మొమిన్ రసూల్, మండ్ల శంకర్ రెడ్డి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అమీర్ హంజా, హుస్సేన్ సాహెబ్, వీర భద్రుడు, సయ్యద్, భాష, అజ్మతుల్లా, అసర్ వజీర్, మిద్దె రహిమాన్, ఇంతీయాస్, గిరి బాబు, పఠాన్, నల్లకాల్వ ముర్తుజ వలి, గౌండ భాష, సంటేన్న, జనసేన నాయకుడు శాలిబాష, విఆర్ఓ చక్రి మరియు అనేకమంది కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.



# క్రీడాకారులను ప్రోత్సహించడమే బుడ్డా సంకల్పం

## వాలీబాల్ శిక్షకులు నిమ్మి.కృష్ణ యాదవ్



ఆత్మకూరు జూన్ 01నంది పత్రిక రాష్ట్ర క్రీడాభివృద్ధి శాఖా వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఆత్మకూర్ పట్టణంలోని క్రీడా వికాస కేంద్రం స్టేడియం లో 30 రోజులు నిర్వహించిన క్రీడలు నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలో %చీ= ఖఎఖ% స్టేడియం లో వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ రైల్వే వాలీబాల్ క్రీడాకారుడు నిమ్మి.కృష? యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగం పొందడం సులభం అవుతుందని అన్నారు. మానసిక మరియు ఆరోగ్యానికి ప్రతిఒక్కరూ యోగ,నడక,క్రీడలపై మొగ్గ చూపాలని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి క్రీడకు సంబందించిన టోర్నమెంట్ లు నిర్వహించి క్రీడాకారులను జాతీయ స్థాయి లో పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. 30 రోజులు శిక్షణ తీసుకున్న ప్రతిఒక్కరికీ త్వరలో క్రీడా ధృవీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. స్టేడియం లో క్రీడాకారులకు అన్ని వసతులు కల్పించి సహకరిస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారికి ప్రతేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. వేసవి శిక్షణ శిబిరాలు రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఆత్మకూర్ లో 7 క్రీడలను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు గారికి జిల్లా క్రీడా అధికారి %వీచీఎ%. రాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, తైక్వాండో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాయబ్.సయ్యద్.అసదుల్లా, ఖోఖో శిక్షకులు మహేబూబ్, బాక్సింగ్ శిక్షకులు ఉపేంద్ర, జిమ్ శిక్షకులు సిద్దిక్, తైక్వాండో శిక్షకులు ఖాజా హుస్సేన్,సామన్న మరియు శిక్షణ తీసుకునే విద్యార్థులు పాల్గొన్నారు

# జూన్ 4న "వెన్నుపోటు దినోత్సవం"

### ప్రజాస్వామ్యాన్ని కాపాడే ర్యాలీకి పిలుపు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 1** జూన్ 4న చేపట్టే "వెన్నుపోటు దినోత్సవం" కార్యక్రమ పోస్టర్ విడుదల చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మిగనూరు నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు బుట్టా రేణుక ఆధ్వర్యంలో జూన్ 4న నిర్వహించనున్న "వెన్నుపోటు దినోత్సవం" కార్యక్రమానికి సంభందించిన పోస్టర్‌ను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు వై. రుద్ర గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర లింగాయత్ విభాగ అధ్యక్షులు వై. రుద్ర గౌడ్ ,మునిసిపల్ వైస్ చైర్మన్ డి.నజీర్ అహమ్మద్ ,ఎమ్మిగనూరు మండల ఎంపీపీ కేశన్న మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని పొందిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కూలదోసినది చరిత్రలో మరిచిపోలేని వెన్నుపోటుగా నిలిచిపోతుందని ధ్వజమెత్తారు. 175లో 151 సీట్లు గెలిచిన, ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కుట్ర రాజకీయాలతో అధికారం నుండి బలవంతంగా తొలగించిన తీరు ప్రజాస్వామ్యంపై దాడిగా అభివరి?ంచారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో అమలు చేసిన సంక్షేమ పాలన %--% అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, వసతి దీవెన, చేయూత, ఉచిత పంట బీమా వంటి అనేక ప్రజా ప్రయోజన సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది మందికి మేలు చేకూరిందన్నారు. ఈ పథకాలు ఓటుకు నోటు వంటి వ్యవస్థలను చెక్క చిత్తుగా గాలి కొట్టేశాయని, ప్రజలు సంక్షేమాన్ని ఆదర్శంగా తీసుకుని మద్దతిచ్చారని గుర్తు చేశారు. ఈ సంక్షేమ పాలనను కేంద్రంగా చేసుకున్న ప్రజా ప్రభుత్వాన్ని కుట్రలు చేసి దించడమే వెన్నుపోటు అని స్పష్టం చేశారు. ప్రజల ఓటుకు గౌరవం చూపని చంద్రబాబు నాయుడు నేత



ృత్వంలోని కూటమి ప్రభుత్వం నిజానికి రాజకీయ దౌర్జన్యం, మోసం, కుట్రలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రస్తుత చంద్రబాబు పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. వలంటీర్లను ఉద్యోగాల నుంచి తొలగించడం, ఫైబర్ నెట్ ఉద్యోగులపై ఉక్కుపాదం మోపడం, మద్యం షాపుల ఉద్యోగులను తొలగించడం,యండియు వ్యవస్థను రద్దు వంటి చర్యల వల్ల వేలాది కుటుంబాలు ఆదాయం కోల్పోయి రోడ్డున పడ్డాయని వ్యాఖ్యానించారు. "సూపర్ సిక్స్" పేరిట ప్రకటించిన హామీల్లో ఒక్కదానికీ అమలు లేదు, మళ్లీ మాయ మాటలతో మోసం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గ్యాస్ కనెక్షన్ల పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినా, లబ్ధి అందకుండా ఉండిపోయిందని వివరించారు. దాదాపు 60 లక్షల మంది ఈ వ్యవహారంలో నష్టపోయిన బాధితులుగా ఉన్నారని వెల్లడిం చారు. జూన్ 4న ఎమ్మిగనూరులో పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు చేపట్టనున్న శాంతియుత నిరసన ర్యాలీలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని ఘనవైభవంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించింది. ప్రతి పల్లె,పట్టణ నుండి ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా గల కార్యకర్తలు చురుకుగా వ్యవహరించాలని పార్టీ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక ఇప్పటికే సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు (చేనేత అధ్యక్షులు)యం.కె.శివ ప్రసాద్, డిష్ కేశవరెడ్డి,వేంకటాపురం బజారి, జిల్లా అధికార ప్రతినిధి యు.కె రాజశేఖర్,మాజీ టౌన్ బ్యాంకు చైర్మెన్ బి.ఎన్.నాగరాజు,పట్టణ ఉపాధ్యక్షులు బజారి రెడ్డి,కోటకొండ నరసింహులు,ప్రధన కార్యదర్శి గడ్డం అంజి,కరే రాము, కార్యదర్శులు గురవ మాభాష,వడ్డే నాగరాజు,కార్యవర్గ సభ్యులు అల్తాఫ్,సోమేశ్, బుట్టా ఈరన్న,ఇంచార్జులు చంద్ర శేఖర్, ఫయాజ్, పామయ్య,శ్రీధర్ రెడ్డి,సయ్యద్ చాంద్,బాబాఖన్, రఘునాథ్ రెడ్డి,లతారెడ్డి,బనవాసి బసిరెడ్డి,గౌస్,అల్లా బకాష్, నరసింహులు,కందనాతి వేణుగోపాల్ రెడ్డి,మంజునాథ్, కనకవీడు చంద్ర శేఖర్,గిరి తదితరులు పాల్గొన్నారు.

# శివకుమారయ్య సేవలు మరువలేనివి

### సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ



**కర్నూలు, పల్లె వెలుగు.** ....డివిజనల్ పిఆర్ఓ శివకు మారయ్య సేవలు మరువలేని వని సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ తెలిపారు.. శనివారం సాయం కాలం సమాచార శాఖ ఉపసం చాలకులు కార్యాలయంలో పదవి విరమణ పొందిన డివిజనల్ పిఆర్ఓ శివకుమారయ్య కి సమాచార శాఖ ఉప సంచాలకులు, సిబ్బంది ఘనంగా పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు.. ఈ సందర్భంగా ఉప సంచాలకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు.. 40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా ఎనలేని సేవలు చేశారన్నారు... ఉద్యోగరీత్యా అనంతపురం, నంద్యాల, కర్నూలు జిల్లాలలో పనిచేసే సుదీర సేవలు అందించారన్నారు.. ఆయన క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఉపసం చాలకులు కోరారు. అనంతరం సిబ్బంది శాలువాలతో ఆయనను సన్మానించారు.. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇనార్మేషన్ ఇంజనీర్ దివాకర్ రావు, సీనియర్ అసిస్టెంట్ ఫర్జానా, లైబ్రేరియన్ నరసింహులు, ఇనార్మేషన్ టెక్నీషియన్ వీరభద్రుడు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# హొరాహొరీగా జరిగిన శాంతిరమ్ ప్రీమియర్ లీగ్ టెన్నిస్ బాల్ టోర్నీ లో విజేతలుగా నిలిచిన ఆర్ఎస్ లెవెన్స్.



**పల్లె వెలుగు. నంద్యాల.** రఘు రామ్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల రోజుల నుండి ఎస్పీజీ గ్రౌండ్స్ లో సుమారు 70 టీం లు వారి ప్రతిభను కనపరుస్తూ పోటాపోటీగా క్రికెట్ ఆడి క్రికెట్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నేడు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఆర్ఎస్ లెవెన్స్ వి ఎస్ మనీ హైట్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఆర్ఎస్ లెవెన్ టీం మొదట బ్యాటింగ్ చేసి 12 ఓవర్లకు గాను 116 పరుగులు చేయగా, రెండో బ్యాటింగ్ చేసిన మనీ హైట్స్ టీం పరుగుల చేదనలో ఓటమిపాలయ్యారు. శాంతి రామ్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన ఆర్ఎస్ లెవెల్స్ కు మొదటి బహుమతి ?60,000/- నగదు ట్రోఫీ ని మిద్దె రఘురాం అందజేశారు. రెండవ బహుమతి ? 40,000/- నగదు ట్రోఫీ ని మని హైట్స్ టీం కు అందజేశారు.

# పీఆర్‌టీయు ఆధ్వర్యంలో మెగా డిఎస్‌సీ మోడల్ టెస్ట్ నిర్వహణ,





**ఆత్మకూరుజూన్01 పల్లె వెలుగు,** ఆత్మకూరు పట్టణం, పద్మావతి హై స్కూల్ లో %ూ=ుఖ% అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెగా %ణుాజ% కి సన్నాహకంగా ఉచితంగా మోడల్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ %ణుాజ% మోడల్ టెస్ట్ నిర్వహణను %ూ=ుఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, మోడల్ టెస్ట్ నిర్వహణ బాధ్యతను విషయ నిపుణులు వై వెంకటేశ్వర్లు నిర్వర్తించారు.., %ణుాజ% కోసం సన్నద్ధమవుతున్న ఉద్యోగార్థులకు మోడల్ టెస్ట్ పరీక్ష అనంతరము ఫలితాలు వెల్లడించడం జరిగింది.ఈ సందర్భంగా %ూ=ుఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మాట్లాడుతూ %ూ=ుఖ% చేపట్టిన ఈ ప్రయత్నం ఉద్యోగార్థులకు వారి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుచుకోవడానికి దోహదపడుతుందని, కాబోయే ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం పనిచేయాలని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రయోజనాల కోసం శక్తి వంచన లేకుండా పనిచేసి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి, ప్రభుత్వ పాఠశాలలకు జీవం పోసి, నవ సమాజ నిర్మాణానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అన్ని వృతులకంటే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అంకితభావం కనబరచాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ఒత్తిడి అధిగమించి విజేతలు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం జయప్రదం కావడానికి, స్నేహా స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆశా బి, నూర్ బాష సహాయ సహకారాలు అందించారు.

ఈ కార్యక్రమంలో %ూ=ుఖ% రాష్ట్ర నాయకులు పి నూర్ మొహమ్మద్, హుస్సేన్ సాహెబ్ దామరేకుల రవి ఆత్మకూరు మండల అధ్యక్షుడు సి ప్రదీప్ కుమార్, వెలుగోడు మండల అధ్యక్షుడు సయ్యద్ మొయినుద్దీన్, నాయకులు సాంబ శివుడు, ముర్తుజా , షఫీఉల్లా, అరిఫ్, మోమిన్ వలి మరియు మహిళా ఉపాధ్యాయునులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

# గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయాలి.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** గోవదా నిషేధ చట్టాన్ని అమలు చేయాలనే సంకల్పంతో ఆదివారం గో అగ్రహా నిరసన దీక్ష నంద్యాల పట్టణం నందు రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ అధ్వర్యంలో నంద్యాల మునిసిపల్ ఆఫీస్ ఎదురుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ జిల్లా అధ్యక్షులు ఎన్.పి.నవీన్ గౌడ్, జిల్లా గో రక్షక్ విభాగ్ జిల్లా ప్రముఖ్ ఎం.రామ్ చరణ్, జిల్లా ఉపాధ్యక్షులు జె.శివ, జిల్లా సహా కార్యదర్శి జి.ప్రతాప్, మండలం అధ్యక్షులు సతీష్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ ఆచారి, పట్టణ ఉపాధ్యక్షులు, ఈ నిఖిల్, మరియు బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీ మండ్ల గంగాధర్, జిల్లా సెక్రటరీ ఆర్ ప్రసాద్ రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకృష? రెడ్డి, మన్యం గోపి, మోహన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేల్పనూరులో భక్తి శ్రద్ధలతో బీరప్ప స్వామి జాతర

### గొర్రెల కాపరుల ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు

**పల్లె వెలుగు వెలుగోడు:** మండలం వేల్పనూరు గ్రామంలో కురువ ప్రజల ఆరాధ్య దైవం అయిన బీరప్ప స్వామి జాతర భక్తిశ్రద్ధలతో ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ జాతరలో ఊరిమధ్య బోనాలతో ఊరేగింపు జరిపి, బీరప్ప గద్దపై మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని బొడ్రయి చుట్టూ పటం వేసి, దేవుడు వచ్చినట్టుగా కురువలపై పటాలను వెక్కించడమే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం చైర్మన్ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై, శాలువాతో సత్కరించబడ్డారు. ఆయన మాట్లాడుతూ, "బీరప్ప స్వామి గొర్రెల కాపరుల ఆరాధ్య దైవం. మా పూర్వికుల నాటి నుంచి ఈ నమ్మకంతో జీవాలను మేపుతూ అడవుల్లో జీవనం సాగిస్తున్న కాపరుల కష్టాలను అర్థం చేసుకోవాలి," అన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో మరిన్ని అవకాశాలు కావాలిలి గొర్రెల కాపరులకు గుర్తింపు కార్డులు, బీమా వంటి అవకాశాలను ప్రభుత్వం మరింత విస్తరించాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రస్తుతం ఒక్క గొర్రె లేదా మేకకు ?27 బీమా చెల్లించి రెండు సంవత్సరాల బీమా వర్తిస్తుందని తెలిపారు. "ఇలాంటి అవకాశాలను మన కాపరులందరూ ఉపయోగించుకోవాలి. నేను ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు, ఎంపీలు ద్వారా ముఖ్యమంత్రి గారికి చేరుస్తాను. ప్రతి గొర్రెల కాపరికి గుర్తింపు కార్డు వచ్చేలా కృషి చేస్తాను," అన్నారు శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గొర్రెల మేకల



సంఘం నాయకులు మిడుతూరు పెద్ద పుల్లయ్య, పాలమారి పెద్ద బూషన్న, ఆకుల వెంకటరమణ, సీమంత అంకన్న, మల్లయ్య, సుద్దల మద్దిలేటి, అసలున్నగారి వెంకటేశ్వర్లు, బుజునూరు నాగేంద్ర, చెరుకుచెర్ల శ్రీరాములు, బైరాపురం పెద్ద ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. పెద్దఎత్తున భక్తులు హాజరై జాతరను విజయవంతంగా నిర్వహించారు.

# విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణ శిభిరం



**నంద్యాల ప్రతినిధి. జూన్ 01. (పల్లె వెలుగు ):**నంద్యాల లోని శ్రీ సాయి నాట్యాంజలి కూచిపూడి కళాక్షేత్రం వారు నిర్వహించిన వేశవి శిక్షణ శిభిరం విజయవంతంగా ముగిసింది .సంస్థ వ్యవస్థాపకులు నాట్యగురువు మరియు చెస్ కోచ్ డా.పల్లెంశెట్టి సురేష్ గత నెల రోజులుగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ వారి సహకారంతో కూచిపూడి మరియు చదరంగం విద్యార్ధులకు శిక్షన ఇచ్చారు .కూచిపూడిలోని మొదటి అడుగులు ,స్లోకాలు,హస్తబేధాలు వంటి మీద శిక్షణ ఇచ్చారు,చదరంగంలో ఓపెనింగ్ గేమ్, మిడిల్ గేమ్ ,ఎండింగ్ గేమ్ వంటి అంశాలు నేర్పించారు.జూన్ 1 న నంద్యాల ఎస్బిఐ కాలనీలో విద్యార్ధులకు సర్టిఫికెట్లు ప్రదానం చెసారు .విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు సంతోష పడ్డారు మరియు గురువు కి ధన్యవాదాలు తెలియజేసారు .

# కార్డు దారులకు చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ





### 65 సంవత్సరాలు నిండిన వారికి, దివ్యాంగులకు నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్

**కర్నూలు పల్లె వెలుగు.....**ప్రజల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం కార్డు దారులకు చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు..ఆదివారం చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ పున:ప్రారంభోత్సవం సందర్భంగా కర్నూలు నగరం ఎన్.ఆర్. పేట రోడ్ నెంబర్ 6 లో ఉన్న పి.సి. పెద్దయ్య చౌక దుకాణాన్ని మంత్రి టి.జి. భరత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం కార్డుదారులకు రేషన్ ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేసేదని, ఇంటి వద్దకు సరుకులు అందించకుండా వీధి చివరలో వాహనం ఉంచి పంపిణీ చేసేవారని, తద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు..అందులో ఉన్న కష్టాలను కూటమి ప్రభుత్వం 11 నెలలపాటు పరిశీలించి , ప్రజల అభిప్రాయాల సేకరించి సమీక్షించిన అనంతరం కార్డుదారులు సరుకులను రేషన్ షాప్ నుండే పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేది వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు.ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు కార్డుదారులు తమకు ఇష్టమైన సమయంలో వెళ్ళి రేషన్ సరుకులు పొందవచ్చని మంత్రి తెలిపారు. దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పై బడిన వృద్ధులకు నిత్యావసర సరుకులను ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు..జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందచేయాలన్న ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.. జిల్లాలో ఈ నెల 1వ తేదీ నుండి అన్ని రేషన్ షాపుల లో సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల 15 వ తేదీ లోపు ఎప్పుడైనా కార్డు కలిగిన వారు సరుకులు తీసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి , జిల్లా కలెక్టర్ కార్డుదారులకు రేషన్ సరుకులను పంపిణీ చేశారు. తదుపరి మంత్రి టి.జి.భరత్ తో కలిసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ 65 సంవత్సరాలు నిండిన కార్డుదారుడు కొత్తపేట , ఇంటి నంబర్ : 41-161 నివాసి జె .రఘునాథరావు ఇంటికి వెళ్ళి ఈ నెల నిత్యావసర సరుకుల ప్యాకెట్ ను వారికి అందజేసి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్డుదారుడు రఘునాథ రావు మాట్లాడుతూ... నా వయసు 75 సంవత్సరాలు నేను రేషన్ దుకాణంలో క్యూ లో నిల్చుకుని, సరుకులు తీసుకొని, అక్కడ నుండి ఇంటికి తెచ్చుకునే పరిస్థితి నాకు లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త పథకం మాలాంటి వృద్ధులయిన వారికి చాలా అనుకూలంగా ఉందని, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మంత్రి ,జిల్లా కలెక్టర్ల తో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య , కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్ , తహసిల్దార్ వెంకటలక్ష్మి , కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని నేషనల్ హైవే 340సి రోడ్డ పనులపై మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి డిమాండ్ కు స్పందన

## రాష్ట్రమంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి హైవే పనులను పరిశీలించి, నాణ్యత లోపాలపై కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం.

**పాములపాడు జూన్ 1 ( పల్లె వెలుగు:**-ఈనెల 27న నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి పాములపాడు అండర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందరరేగా నియోజవర్గంలో వేస్తున్న నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి పనులను పరిశీలించి, అన్ని నాసిరకంగా చేస్తున్నారని, నాణ్యత లోపాలు చాలా ఉన్నాయని, దీనిపై థర్డ్ పార్టీ విచారణ లేదని, కనుక ఈ రోడ్డుపై సిబిఐతో విచారణ జరిపించాలని, ఎమ్మార్వో కు, తర్వాత నాయకులతో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకట స్వామి నాణ్యత లోపల డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చి మే -31 వ తేదీన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి, నాణ్యత లోపాలను పరిశీలించి, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. పాములపాడులోని, చెలిమిల్ల రస్తాలో నిర్మిస్తున్న కొత్తపల్లి- పాములపాడు మండలాలను కలుపుతున్న నేషనల్ హైవే ఎన్ఎస్ 340 సి అండర్ బ్రిడ్జిని నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి, నాయకులు,కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి సదర్శించారు. ఈ సందరరేగా నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే ఈ నేషనల్ హైవే అండర్ బ్రిడ్జిని హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ అండర్ బ్రిడ్జి ద్వారా దాదాపు 50 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారని, ఆంధ్రప్రదేశ్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరం, కొలనుభారతి పుణ్యక్షేత్రాలు కొత్తపల్లి మండలంలో ఉన్నాయని, వీటిని సందర్శించడానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, ప్రజలే కాక, చాలా రాష్ట్రాల నుండి పర్యటకులు ఈ పుణ్యక్షేత్రాలకు వస్తుంటారన్నారు. అదేవిధంగా ఈ నేషనల్ హైవే కు నాణ్యతలేని తెలుగు గంగ ఎర్రని మెత్తని రాయి కంకర వేస్తున్నారని అన్నారు.

నాణ్యతలేని పనులు యదేఛగా చేస్తున్న కూడా థర్డ్ పార్టీ ఎంక్వయిరీ లేదన్నారు. ఏ రోడ్లు వేయాలన్నా కూడా ప్రజల అభీష్ట మేరకే, వారి సమస్యలను పరిష్కరించి వేయాలన్నారు. నేషనల్ హైవే అధికారులు జిల్లా కలెక్టర్లకు తప్పుడు నివేదికలు అందిస్తున్నారుఅన్నారు. కనుక ఈ నేషనల్ హైవే ఎన్ ఎస్ 340 సి నాణ్యతలేని పనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిబిఐతో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. నేను కూడా నేషనల్ హైవే అథారిటీ పై అధికారులకు కంప్లైంట్ ఇస్తానన్నారు. అనం తరం నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి తహసిల్దార్ జి. సుభద్రమ్మకు అండర్ బ్రిడ్జ్ హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కోరుతూవినతిపత్రం సమర్పించారు. నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకట స్వామి నేషనల్ హైవే నాసిరకం పనులపై సిబిఐతో విచారణ జరిపించాలన్న ప్రెస్ మీట్ లో పత్రికాముఖంగా డిమాండ్ చేయడం జరిగింది. దీనికి స్పందించిన జాతీయ పత్రికలు మే-31వ తేదీన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి పరిశీలనకు వస్తున్న సందరరేగా చూసిన రహదారి నాణ్యత లోపాలు ఈ విధంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి ఎన్హెచ్ 340సి పనుల నాణ్యతపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. దాదాపు 1179 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న 66.115 కిలోమీటర్ల రహదారి ఇప్పటికే పలుచోట్ల చిదిరిపోతూ ప్రమాదాలకు దారితీస్తోందన్నారు. వర్షాలు పడిన ప్రతీసారి రహదారి పక్కల మట్టి వర్షంలో కొట్టుకుపోతుండటంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితులు రహదారి నిర్మాణంలో నాణ్యతా లోపాలను బయటపడుతున్నాయన్నారు. రహదారి పక్కనున్న వైనాలు వర్షం వచ్చిందంటే మట్టితో వాసిపోతున్నాయి. పక్కనున్న తాగునీటి పైపులైన్లు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రోడ్డు








ప్రయాణికులకు ప్రమాదాన్ని తీసుకువస్తోంది. కొన్ని చోట్ల మట్టితో డ్రైనేజీలను కూడా నింపేసిన ద ృశ్యాలు కనిపిస్తున్నాయి. పోకలైనర్లు, టిప్పర్లు, ట్రాక్టర్లు, జేసీబీలు, రోల్లర్లు ఉపయోగించి పనులు కొనసాగుతున్నప్పటికీ, వర్షాల వలన రహదారి పక్క భాగాలు పూర్తిగా చెదిరిపోతున్నాయన్నారు.

చిన్న వాహనాలు, ద్విచక్ర వాహనాలు వెళ్తున్న సమయంలో రోడ్డు పక్కకు వాలే ప్రమాదం నెలకొందన్నారు. కాంట్రాక్టు కంపెనీలు ప్రామాణిక విధానాలను పాటించకపోవడం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని నిపుణులు అభిప్రాయపడు తున్నారన్నారు. సాంకేతికంగా నిపుణుల పర్యవేక్షణ లేకుండా, పనులు జరగడం నాణ్యత తక్కువగా ఉండడానికి కారణమని తెలుస్తోందన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రహదారి మరింతగా దెబ్బతినే అవకాశముందన్నారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. మోటారు వాహనదారులు, రోడ్డుపై ప్రయాణించే పౌరులు ప్రమాదాలను ఎదుర్కొంటున్న ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన అవసరం మరింత ఉందని మాజీ ఎమ్మెల్యే- లబ్బి. వెంకటస్వామి అన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువులో రాణించాలి

## -ఏఎస్పీ రాఘవేంద్ర





**నంద్యాల ప్రతినిధి. జూన్ 01. పల్లె వెలుగు::** విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువులో ఉన్నతంగా రాణించాలని ఎఎస్పి రాఘవేంద్ర అన్నారు.ఆదివారం నంద్యాల పట్టణంలో పుల్లారెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి ప్రతిభ పురస్కారాల ప్రదానోత్సవం వాయిస్ సంస్థ అధ్యక్షులు మురళీక ృష? ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ చదువు పేదరికనికి అడ్డు కాదని విద్యార్థులు చదువులో రాణించి అత్యున్నత పదవులు అధిరోహించాలని అన్నారు సమాజంలో ఎంతో మంది మేధావులు వివిధ రకంలో పుట్టి ప్రపంచ స్థాయిలో ఎదిగిన వాళ్ళు ఉన్నారని అన్నారు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈవో సత్య నాదేండ్ల అనంతపూర్ జిల్లాలో చిన్న పల్లెటూరులో పుట్టి ప్రపంచ స్థాయిలో పేరుగాంచిన మైక్రోసాఫ్ట్ సీఈవో రాణించినట్లు తెలిపారు వాల్మీకి బోయలు విద్యలో వెనుకబడి కూలి నాలుగు చేసుకుంటున్నారని తమ పిల్లలను విద్యలో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు వాయిస్ సంస్థ ద్వారా విద్యార్థులకు బహుమతులు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నంద్యాల అధ్యక్షులు విష?వర్ధన్ రెడ్డి టిడిపి నాయకులు శ్రీనివాసులు మహేష్ నాయుడు ఎన్నారై వెంకటేశ్వర్లు వాల్మీకి సంఘం నాయకులు వాయిస్ సంస్థ సెక్రెటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి భోజన ఏర్పాట్లు చేసిన పాట్నా పల్లె రిటైర్డ్ సి ఆర్ డి ఏ అధికారి రాముడు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# గంగపాలెం లో ఘనంగా గంగమ్మ తిరునాళ్ల మహోత్సవం



**మర్రిపాడు జూన్ 01 పల్లె వెలుగు :** గంగపాలెం గ్రామంలో గంగమ్మ తిరునాళ్ల మహోత్సవాన్ని మూడు రోజులపాటు గ్రామస్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు.చివరి రోజైన నేడు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పొంగళ్ళు పొంగించి మొక్కులు చెల్లించుకున్నారు.15 సంవత్సరాల తర్వాత గ్రామంలో గంగమ్మ తిరునాళ్ళు నిర్వహిస్తుండడంతో గ్రామానికి చెందిన ఇతర ప్రాంతాల్లో ఉన్న భక్తులు,బంధుమిత్రులు అధిక సంఖ్యలో హాజరై తిరునాళ్ళను ఆనందోత్సాహాలతో ఎంతో కోలాహలంగా నిర్వహించారు.

# మళ్లీ మొదటికి వచ్చిన రేషన్ పంపిణీ



**దొర్నిపాడు జూన్ 1 పల్లె వెలుగు** ప్రజలు ప్రభుత్వం అందించే నిత్యావసరసరుకులు ఆయా గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ షాపుల నుండి సరు కులు తెచ్చుకునేవారు అయితే గత ప్రభుత్వము మీ సరుకులు మీ ఇంటి వద్దకే అందిస్తామని వాహనాల ద్వారా పంపిణీ చేపట్టింది, ప్రస్తుత ప్రభుత్వము మళ్లీ మొదట అందించిన విధంగానే రేషన్ షాపుల వద్ద నిత్యవసర సరుకులు తీసుకునే ఏర్పాటు చేశారు ,అందులో భాగంగా జూన్ 1తేదీ నుండి రేషన్ షాపుల వద్దసరుకులు తీసుకునేందుకు ఎమ్మార్వో చర్యలు చేపట్టారు ఆదివారం అన్ని గ్రామాల్లో రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని తాసిల్దార్ సుభద్ర పరిశీలించారు, ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం,

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,



**ఆత్మకూరు జూన్ 01 పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభు త్వం అమలుచేస్తున్న పథకాలను పేదలు సద్వినియోగపరుచుకొని అభివ ృద్ధి చెందాలని శ్రీశైలం నియోజక వర్గంఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలో రేషన్ షాపులను సందర్శించి నిత్యావసర సరుకులను కార్డు దారులకు అందజేశారు. ఈసందరరేగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ ప్రభుత్వం తక్కువ ధర లకు నిత్యావసర సరుకులను పంపిణీ కొత్తపేట,పెద్ద బజారు, గాంధీ పార్క్,ఏరియాలో షాపుల దార సరుకులు వ ృద్ధులకు దివ్యాంగులు ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీపాత పద్ధతిలోనే రేషన్ సరుకులు పంపిణీ ఎమ్మెల్యే బుడ్డా ప్రారంభం, చేశారు, అదేవిధంగా.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది, అనిఅన్నారు,వెన్నుపోటు దినోత్సవం అంటూ వైసీపీనేతలుసిగ్గులేకుండా వస్తున్నారు,ఐదేళ్లలో పాలనలోమీరేం అభివ ృద్ధి చేశారో ప్రజలకు తెలపాలన్నారు, రేషన్ షాపు డీలర్లు అక్రమాలకు పాల్పడకుండా కార్డుదారులకే సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడి నట్లయితే రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు రేషన్ డీలర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు,



# మొక్కలు నాటి పర్యావరనాన్ని పరిరక్షిద్దాం

## ఇన్నర్ విల్ అధ్యక్షురాలు ఉషారాణి



**ఆళ్లగడ్డ ప్రతినిధిజూన్1 పల్లె వెలుగు** చెట్లను రక్షిస్తే అవి మనలను రక్షిస్తాయి కాబట్టి మొక్కలు నాటి పర్యావరనాన్ని పరిరక్షిద్దాం అని ఇన్నర్ వీల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు గాండ్ల ఉషారాణి తెలిపారు. ఆదివారం ఆళ్లగడ్డ ఆర్ టి సి బస్టాండ్ ఆవరణం లో ఇన్నర్ వీల్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి, 30 మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ ృక్షో రక్షతి రక్షితః అన్నారు ఆర్యులు, చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అన్నారు. నేడు బస్టాండ్ ఆవరణం లో మొక్కలను నాటు తున్నాము అంటే ప్రయాణికులకు స్వఛమైన గాలి సమకూరాలనే ఉద్దేశం తోనే మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం 4 మొక్కలను నాటీ వాటిని పెంచి పోషిస్తే పర్యావరణానికి మన వంతు సేవ చేసినట్లు అవుతుందని ఆన్నారు. ఆలాగే విద్యాలయాలలో కానీ, ఇంకా ఎక్కడైనా బాధ్యత తీసుకుని ఎవరైతే మొక్కలను ఎక్కువ గా పెంచుతారో వారికి మా ఇన్నర్ వీల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తరపున బహుమతులు అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది దానం,ఇన్నర్ వీల్ సభ్యులు శ్రీదేవి, సుజాత, సరోజ, విజయ పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 1 పల్లె వెలుగు** జూన్ 2 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 2వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. **గమనిక:** అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# నేడు కుప్పం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ) జూన్ 1 :** కుప్పం పట్టణంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదివారం ఓ ప్రకటన తెలిపారు. ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే సోమవారం అర్జీలు సమర్పించాలని వికాస్ మర్మత్ ప్రజలకు సూచించారు.

# ఏపీ లో కోవిడ్ కేసులు పెరుగుతున్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి



**నూజివీడు చీఫ్ బ్యూరో :జూన్:01పల్లె వెలుగు** దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్ననందున కొవిడ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు, సమూహాలుగా ఏర్పడే కార్యక్రమాలు చేయొద్దని,రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, ఎయిర్ పోర్టులో సోషల్ డిస్టెన్స్ పాటించాలని, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వ ృద్ధులు, గరవేతులు ఇళ్ల నుంచి అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు తెలిపారు. విదేశాల నుంచి వచ్చిన వారికి కొవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు, మాస్కులు, పీపీఈ కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్యాధికారులకు మంత్రి, ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు, ముఖ్యంగా ప్రభుత్వ హాస్పటల్లో కోవిడ్ ను ఎదుర్కోవడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని మెరుగైన వైద్యానికి వైద్యపరికారాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యాధికారులకు అదేశించారు. ప్రత్యేక పర్యవేక్షణతో సమన్వయంతో అధికారులు పనిచేయాలన్నారు. కోవిడ్ ను ఎదుర్కోవడానికి గ్రామ, మండల స్థాయి ప్రభుత్వ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించి తగిన జాగ్రత్తలు తీసుకొనేలా చూడాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. ప్రజలంతా మాస్క్, శానిటేషన్, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చన్నారు,

# యోగా రిజిస్ట్రేషన్ లు త్వరితగతిన పూర్తి చేయాలి..

## యోగాపై నిర్వహించిన గ్రామ స్థాయిలో పోటీల్లో ఇంతవరకు 18,991 మంది పాల్గొన్నారు. సోమవారం నుండి మండల స్థాయిలో పోటీలు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..



**ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్, 1: పల్లె వెలుగు** జిల్లాలో యోగా అభ్యాసన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం సాయంత్రం వరకు 6,59,725 మంది రిజిస్ట్రేషన్స్ పూర్తిచేసుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8.30 లక్షల మందిని భాగస్వాములను చేయాలనే లక్ష్యానికి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు 6,59,725 మంది రిజిష్టర్ అయ్యారన్నారు. లక్ష్యానికి అనుగుణంగా రిజిస్ట్రేషన్స్ వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు గ్రామ స్థాయిలో వివిధ స్థాయిల్లో యోగాకు సంబంధించిన పలు అంశాలపై పోటీలను నిర్వహించగా , వాటిలో 18,991 మంది పాల్గొనగా వారిలో 15,150 మంది విజేతలుగా నిలిచారన్నారు. సోమవారం నుంచి మండల స్థాయిలో పోటీలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ పోటీల్లో గ్రామ స్థాయిలో విజేతలుగా నిలిచిన వారు మండల స్థాయిలో పాల్గొంటారన్నారు.

# మా అమ్మ ఊగుతోంది..

**బిడ్డల కళ్లముందే ఉరేసుకున్న తల్లి**
**బయటకు వచ్చి చెప్పిన చిన్నారులు**
**చిన్న సంసారంలో చిచ్చుపెట్టిన ఆన్‌లైన్ బెట్టింగ్, తాగుడు వ్యసనం**
**భార్యాభర్తల ఘర్షణ...క్షణికావేశంలో భార్య ఆత్మహత్య**
**అనంతపురం జిల్లా యాడికిలో ఘటన**



ఎదురుగా ముద్దులొలికే కన్నబిడ్డలు ఇద్దరూ ఆడుకుంటున్నారు...అయితే, ఆ తల్లికి ఎంత కష్టమొచ్చిందో ఏమో...పిల్లలు ఏమైపోతారో అని కూడా ఆలోచించకుండా వారి కళ్లముందే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి ఏం చేస్తోందో తెలియని పిల్లలు 'మా అమ్మ ఇంట్లో ఊగుతోంది' అని బయటకు వచ్చి చెప్పడంతో చుట్టుపక్కల వారు వచ్చిచూసినా ఫలితం లేకపోయింది. ఆమె అనంతలోకాలకు వెళ్లిపోయింది. అనంతపురం జిల్లా యాడికిలోని చౌడేశ్వరికాలనీలో పామిశెట్టి తిరుపతయ్య, ధనలక్ష్మి (26) దంపతులు నివసిస్తున్నారు. వీరికి కుమారుడు శ్రీహాస్ (6), కుమార్తె లాస్య (4) ఉన్నారు. తిరుపతయ్య కూలి మగ్గం నేసే పని, ధనలక్ష్మి పట్టుచీరల దుకాణంలో కూలి పని చేస్తుం టారు. ఈ చిన్న సంసారంలో వ్యసనం చిచ్చుపెట్టింది. తిరుపతయ్య ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడ్డాడు. మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ పోషణ విషయమై ఆదివారం ఉదయం భార్యాభర్తలు గొడవపడ్డారు. అనంతరం తిరుపతయ్య బయటకు వెళ్లిపోయాడు. క్షణికావేశానికి లోనైన ధనలక్ష్మి పిల్లల ఎదుటే ఇంట్లో ఉరేసుకుంది. ధనలక్ష్మి ఉరేసుకుని, విలవిల్లాడుతున్నా అభంశుభం తెలియని బిడ్డలు అక్కడే ఆడుకుటుండడం గమనార్హం. 'మా అమ్మ ఇంట్లో ఊగుతోంద'ని చిన్నారులు చెప్పడంతో స్థానికులు చూసి కిందికి దింపి, యాడికి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమె మ ృతిచెందినట్టు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## సంగమేశ్వరంలో భక్తుల కిటకిట

**-వేపధారు శివలింగానికి పూజలు**





**కొత్తపల్లి- పల్లె వెలుగు :** మండలంలోని పవిత్ర పుణ్యక్షేమైన సప్తనది సంగమేశ్వరంలో భక్తులు కిటకిటలాడారు. ఆదివారం సెలవుదినం కావడంతో సంగమేశ్వరంలో భక్తులు సందడి చేశారు. ఆంధ్రా, తెలంగాణా రెండు రాష్ట్రాలనుంచి వందల సంఖ్యలో భక్తులు శ్రీ లలితా సంగమేశ్వరుడిని దర్శించుకున్నారు. దీనికి తోడు ఎగువనుంచి శ్రీశైలం జలాశాయానికి వరదనీరు ఎక్కువగా వస్తుంది. దీంతో దిగువ పుష్కరఘాట్ను-క ృషా?జలాలు తాకాయి. వచ్చిన భక్తులు ముందుగా క ృషా?జలాలలో పుణ్యస్నానాలు చేసి, ఆలయ ఆవరణలోని దేవాతా మూర్తులవద్ద కాయ కర్పూరం సమర్పించి, దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా గరాళేంయంలోని వేపదారు శివలింగానికి కుంకుమార్చన, పుష్పార్చన, బిల్వార్చన, కృషా?జలాలతో అభిషేకం, మంగళహారతి వంటి విశేషపూజా కార్యక్రమాలు చేసుకొని భక్తి పరావశ్యంతో పరశించిపోయారు.

## పండుగ వాతావరణంలా వలస నూతన రేషన్ షాపు ప్రారంభం



**అమరాపురం పల్లె వెలుగు జూన్ 01:** మండల పరిధిలోని వలస గ్రామం నందు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం మండల కన్వీనర్ గణేష్ మరియు డీలర్ రూపమ్మ రేషన్ షాపును అట్టహాసంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రేషన్ షాపులను మరింత అభివ ృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వినియోగదారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తారని, రేషన్ షాపుల వద్ద ఒక క్యూఆర్ కోడ్ కూడా పెట్టించి, వినియోగదారులు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే డైరెక్ట్ గా స్కాన్ చేసి తమ సమస్యలు చెప్పుకోవచ్చని అలానే దివ్యాంగులు, వ ృద్ధుల కోసం సెపరేట్ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయాలని డీలర్లకు కన్వీనర్ సూచించారు. గత వైసిపి ప్రభుత్వం చేపట్టిన ఎండియు ఆపరేటర్ల ను పూర్తిగా ఆ విధానాన్ని రద్దుచేసి రేషన్ షాపు డీలర్ల ద్వారా రేషన్ పంపిణీ చేయడానికి ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం చాలా సంతోషమైన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, బిఎస్ నాగరాజు, చెన్నప్ప, నిరంజన్, చంద్రశేఖర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## గుట్టకొండ నరసింహ స్వామి దేవస్థానంలో స్కంద షష్టి సందర్భంగా విశేష పూజలు.

**రుద్రవరం.జూన్ 01( పల్లె వెలుగు :** స్కంద షష్టి సందరరేగా గుట్టకొండ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా భక్తుల భాగస్వామ్యంతో అరుదైన విధంగా 108 శివలింగాలు పుట్ట మన్నుతో తయారు చేయడం జరిగింది. ఆ తరువాత అర్చకులు అన్ని శివలింగాలను కలిపి ఒక భారీ శివలింగం ఆకారంలో అమర్చి, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామడుగు కౌశి విశ్వనాథ శర్మ భక్తుల గోత్ర నామాలతో అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి క ృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందించారు.



## పల్లకీ ఉత్సవం



**లోకకల్యాణంకోసం దేవస్థానం శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 01(పల్లె వెలుగు )** శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర?మి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.

## పలివెల గ్రామంలో పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట చీఫ్ బ్యూరో జూన్ 1 పల్లె వెలుగు** కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ప్రభుత్వం రాయితీపై పాడి రైతులకు అందించే పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు.పాడి పరిశ్రమను అభివ ృద్ధి చేసేందుకు ప్రభుత్వం క ృషి చేస్తోందని చెప్పారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా పాడి పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.రైతులకు తోడుగా ఉండేందుకు గోకులాలు నిర్మాణం చేపట్టి రైతులకు మేలు చేశామన్నారు.పాడి రైతులకు లాభిసాటి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్ని విధాలా సహకారం అందించేందుకు క ృషి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

## కళారాధన వేసవి శిక్షణా శిబిరాల ముగింపు ఉత్సవం



**నంద్యాల ప్రతినిధి. జూన్ 01. పల్లె వెలుగు ):** కళారాధన సాంస్క ృతిక సంస్థ గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి మున్సిపల్ టౌన్ హాల్లోనిర్వహిస్తున్నారు.కళారాధన, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స ృజనాత్మక సాంస్కృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి జూన్ రెండవ తేదీ వరకు 300 మంది బాల బాలికలు, యువతకు వివిధ అంశాలలో 30 మంది కోచ్ లతో స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల సాంస్క ృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఇదే కార్యక్రమంలోనే పదవ తరగతిలో జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ త ృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రథమ ద్వితీయ త ృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామక ృష?య్య ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరిస్తారు.ఈ సాంస్క ృతిక కార్యక్రమాలు తిలకించడానికి కళాభిమానులందరినీ కళారాధన ఆహ్వానిస్తున్నది. డాక్టర్ సి.మధుసూదనరావు. అధ్యక్షులు. డాక్టర్ జి.రవిక ృష?, ప్రధాన కార్యదర్శి. పత్తి రంగనాథ్, కార్యనిర్వాహక కార్యదర్శి, క్యాంప్ కోఆర్డినేటర్.

25th ANNIVERSARY
2000 2025
కళారాధన- నంద్యాల

## యోగా ద్వారా ఐక్యత - వారధి

**జూన్ 2వ తేదీ నుంచి జూన్ 6 వరకు యోగా పై మండల స్థాయిలో పోటీలు జిల్లా కలెక్టర్‌కె.వెట్రిసెల్వి**



**ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్1 పల్లె వెలుగు :** యోగా ద్వారా ఐక్యత - వారధి పేరిట జూన్ 2వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు మండల స్థాయిలో యోగ పై పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జూన్ 2వ తేదీన జూనియర్ విభాగం(10బి18 వయస్సు) సోలో యోగా ఆసనాలు, సూర్య నమస్కారం, ప్రాణామాయం, మెడిటేషన్ లలో ఉ.7:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోటీలు నిర్వహిస్తారన్నారు. జూన్ 3వ తేదీన యువజన విభాగంలో (19-35 వయస్సు), సీనియర్ విభాగంలో 35 సంవత్సరాలు వయస్సు పైబడిన వారికి సోలో యోగఆసనాలు, సూర్య నమస్కారం, ప్రాణామాయం మెడిటేషన్ లలో ఉ.7:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోటీలు నిర్వహిస్తారన్నారు. జూన్ 4వ తేదీ జూనియర్ యంగ్, సీనియర్ విభాగాల్లో యోగ సాంగ్, యోగ పెయింటింగ్ ,యోగ పై స్కిట్ ,రోల్ ప్లే పోటీలు నిర్వహించబడతాయన్నారు జూన్ 6వ తేదీ జూనియర్ యంగ్ ,సీనియర్ విభాగాల్లో క్విజ్,పోస్టర్, స్లోగన్ ,వ్యాసరచన షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ అంశాలపై పోటీలు నిర్వహించ బడతాయన్నారు. మండల స్థాయిలో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించబడతాయన్నారు.

## రేషన్ డీలర్ ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమం..



**పల్లె వెలుగు గడివేముల.** గడివేముల మండల పరిధిలోని గిరిజన తండాలో కుటుంబ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభంలో భాగంగా ఇన్నాళ్లు ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీతో సతమతమైన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉపశమనం కలిగించింది.పాణ్యం నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి. గౌరు చరిత రెడ్డి గారి ఆదేశాల మేరకు నేటి నుంచి రేషన్ షాపుల వద్దే పంపిణీ ప్రారంభం కావడంతో రేషన్ కార్డుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మి కుంట తాండ గ్రామంలో ఉదయాన్నే టిడిపి నాయకులు బాబు నాయక్,స్థానిక డీలర్ లిదుషంత్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈరోజు నుంచి 15వ తేదీ వరకు నిర్దేశించిన సమయాల్లో పంపిణీ ఉంటుందని వినియోగదారులు తమకు అనుకూలమైన సమయాల్లో రేషన్ పొందవచ్చని వారు తెలిపారు. కార్యక్రమంలో ఐటీడీపీ వినోద్ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2వ తేదీన చింతలపూడిలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహణ

**చింతలపూడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరుచింతలపూడి, చీఫ్ బ్యూరో జూన్ 1 పల్లె వెలుగు** జూన్ 2వ తేదీన సోమవారం చింతలపూడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని చింతలపూడి లోని యం ఆరో వో కార్యాలయంలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో కూడా యధావిధిగా సంబంధిత అధికారులతో గ్రీవెన్స్ స్వీకరణ నిర్వహించబడుతుందన్నారు. అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు

## ప్రజా ప్రతినిధులంటే, అధికారులకు చులకనా...?

**- సర్పంచ్ నిత్య లక్ష్మీదేవి**



**కొత్తపల్లి- పల్లె వెలుగు :** రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులుకు, అధికారులకు, నాయకులకు అంత చులకననా...? అని నందికుంట గ్రామ సర్పంచు నిత్యలక్ష్మీదేవి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. నందికుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు, నాయకులు కలసి రేషన్ షాపును ప్రారంభించారన్నారు. ఆ కార్యక్రమానికి సర్పంచునైన నాకు కనీసం అధికారులు సమాచారం ఇవ్వకుండా ఎటువంటి పదవులు లేని నాయకులతో ప్రారంభించడం అధికార దుర్వినియోగం అవుతుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో కూడా ప్రజాప్రతినిధులను పాల్గొననివ్వకుండా నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడడం బాధకరమన్నారు.

## కుప్పం లో మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు జూన్ 1 :** కుప్పం మండల పరిధిలో మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ శంకరయ్య ఆదివారం హెచ్చరించారు. కుప్పం పట్టణంలోని పలు ప్రాంతాలలో వాహనాలు నడుపుతున్న మైనర్లు వారి తల్లిదండ్రులకు ఆదివారం పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి వారితోపాటు ఎదుటివారి జీవితాలతో ఆడుకోవద్దని తల్లిదండ్రులకు సీఐ తెలిపారు. తల్లిదండ్రులు మైనర్లు అయినా తమ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు.

## మండల వైయస్సార్ టీయూసీ అధ్యక్షుడుగా నూర్ బాష



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలానికి వైయస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ విభాగానికి అధ్యక్షుడుగా అబ్బీపురం గ్రామానికి చెందిన షేక్ నూరు బాషా ఎంపికయ్యారు. ఆదివారం నంద్యాలలోని వైసిపి కార్యాలయంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అధ్యక్షుడుగా ఎంపిక చేసినందుకు క ృతజ్ఞతలు తెలిపారు.

# యోగాతో ఇంటిల్లిపాదికీ యోగానందం..!!





## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా.. కడప వైఎస్ రాజారెడ్డి స్టేడియంలో యోగాసనాలు "ఫ్యామిలీ యోగా" లో పాల్గొన్న 4,365 మంది కుటుంబ సభ్యులు

**కడప, చీప్ బ్యూరో జూన్ 1 : పల్లె వెలుగు** మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే.. ఇంటిల్లిపాదికీ యోగానందం, ఆరోగ్య భాగ్యం సొంతం అవుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.

యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా... ఆదివారం ఉదయం కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో కడప నగరపాలక సంస్థ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్యామిలీ యోగా" కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సుమారు 1000 కుటుంబాలకు చెందిన 4,365 మందికి మాస్టర్ ట్రైనర్లు యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై యోగాసనాలు వేసి జిల్లా ప్రజలకు సూర్తిగా నిలిచారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఫ్యామిలీ యోగా కార్యక్రమానికి ఒక్కో కుటుంబానికి చెందిన పిల్లలు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మొదలైన మూడు కెరగిరీలకు చెందిన 4,365 మంది హాజరై యోగాసనాలు వేయడం.. గర్వించదగ్గ విషయం అన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందరరేగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్త ృతంగా పాల్గొనాలని కోరారు. కడప నగరంలో "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో నిర్వహించిన కార్యక్రమం నగర ప్రజల్లో నూతనోత్సాహం నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనడం ఆనందదాయకమైన విషయం అన్నారు. కాగా "యోగాంధ్ర క్యాంపెన్ -2025" మాసోత్సవాలు మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఈ ఆదివారం "ఫ్యామిలీ యోగా" కాన్సెప్ట్ తో జిల్లాలోని అన్ని కుటుంబాలకు యోగాపై అవగాహన, యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా




నిర్వహించడం జరుగుతోందన్నారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో కడప మునిసిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి, కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్, జిల్లా పర్యాటక అధికారి సురేష్ కుమార్, స్టెప్ సీఈఓ సాయి గ్రేస్, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజలక్ష్మి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డిఎమ్ హెచ్ఓ డా.నాగరాజు, డిఎస్డిఓ జగన్నాథ రెడ్డి, ఆయుష్ నోడల్ అధికారి డా. మురళి తదితర జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పలువురు ఉద్యోగులు, ఎన్జీవో ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

## నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) నిర్వహణ ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437 డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, చీప్ బ్యూరో జూన్ 01 :పల్లె వెలుగు** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ :** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి లి%వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో మాజీ సైనికులు

**ఏలూరు చీఫ్ బ్యూరో ,జూన్ 1 పల్లె వెలుగు :**ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి వారి ఆదేశముల మేరకు ఏలూరు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమము నిర్వహించినట్లు జిల్లా సైనిక సంకేమ అధికారి కె.వి. సాయిప్రసాద రావు తెలిపారు.ఆదివారం స్థానిక కోటదిబ్బ లోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం భవనంలో ఏలూరు జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ కేతినేని భాస్కరరావు, కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమము నిర్వహించారు. సీనియర్ యోగా గురువు ఎక్స్ సార్జంట్ కె. ఆదినారాయణ యోగా ప్రాణాయామం ప్రాక్టీస్ చేయించారు. సుమారు 25 మంది మాజీ సైనికులతో పాటు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ప్రసాద రావు ,సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక 1100 మీకోసం కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదులు నమోదు, ఫిర్యాదుల వివరాలు తెలుసుకొవచ్చు.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఐ.ఎ.ఎస్

**భీమవరం చీఫ్ బ్యూరో : జూన్1, పల్లె వెలుగు** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జూన్ 2 సోమవారం జిల్లా స్థాయితో పాటు డివిజనల్, మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నాగరాణి తెలిపారు.



"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. అదే విధంగా అర్జీదారులు యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితికి సంబంధించి ఇనార్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా తెలిపారు.

# చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ..

**పల్లె వెలుగు గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోగల గ్రామాలలో కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, గడివేముల మూల పెద్దమ్మ ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి,ఆధ్వర్యంలో గడివేములలో ఉన్న రేషన్ దుకాణాలను అట్టాసంగా ప్రారంభించారు. 65 సంవత్సరాలు నిండిన వారికి దివ్యాంగులకు నిత్యావసర సరుకులు డోర్ డెలివరీ. మండలంలో ప్రారంభం కావడంతో చౌక దుకాణాలు యజమానులు హర్షం వ్యక్తం చేశారు,గత ప్రభుత్వం కార్డుదారులకు రేషన్ ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేసేదని, ఇంటి వద్దకు సరుకులు అందించకుండా వీధి చివరలో వాహనం ఉంచి పంపిణీ చేసేవారని, తద్వారా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారన్నారు..అందులో ఉన్న కష్టాలను కూటమి ప్రభుత్వం 11 నెలలపాటు పరిశీలించి , ప్రజల అభిప్రాయాల సేకరించి సమీక్షించిన అనంతరం కార్డుదారులు సరుకులను రేషన్ షాప్ నుండే పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేది వరకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు.ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు కార్డుదారులు తమకు ఇష్టమైన సమయంలో వెళ్ళి రేషన్ సరుకులు పొందవచ్చని ఆయన తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు అందచేయాలన్న ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకున్నారు. ఈ నెల 1వ తేదీ నుండి అన్ని రేషన్ షాపుల లో సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వయసు పైబడినవారు ఇబ్బందుల తలెత్తకుండారేషన్ దుకాణంలో క్యూ లో నిల్చుకుని, సరుకులు తీసుకొని, అక్కడ నుండి ఇంటికి తెచ్చుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త పథకం వృద్ధులయిన వారికి చాలా అనుకూలంగా ఉందని, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# బేతంచెర్ల కు వస్తున్న డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల జూన్ 1 ( పల్లె వెలుగు).** డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి సోమవారం ఉదయం 8 గంటలకు బేతంచెర్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయం నకు వస్తున్నారని, బేతంచెర్ల టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య తెలిపారు.కూటమి నాయకులగు తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కదలి రావలయునని కోరారు.

# బ్రెజిల్ లోని 11వ బ్రిక్స్ సమావేశాలకు బయలుదేరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**నంద్యాల ప్రతినిధి. జూన్ 01. పల్లె వెలుగు ):** ఈ నెల 3-5వ తేదీ వరకు బ్రెజిల్ దేశంలో జరిగే 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్లో పాల్గొనడానికి భారత పార్లమెంట్ లోక్సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో ఈరోజు అనగా ఆదివారం బ్రెజిల్లోని బ్రెసిలియాకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బయలుదేరి వెళ్లారు. బ్రిక్స్ దేశాల మధ్య పార్లమెంటరీ సహకారాన్ని బలోపేతం చేయడానికి ఈ ఫోరం ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుందని లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా ఆదివారం అన్నారు.బ్రెసిలియాలో జరిగే 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంలో, లోక్సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ ఎంపీలు సురేంద్ర సింగ్ నగర్, విజయ్ బాఘెల్, వివేక్ ఠాకూర్ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలతో కూడిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందానికి లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వం వహిస్తారు.సమ్మిళిత వృద్ధి, స్థిరమైన అభివృద్ధి, అంతర్-పార్లమెంటరీ సహకారాన్ని ప్రోత్సహించడానికి బ్రిక్స్, భాగస్వామ్య దేశాల అధ్యక్ష అధికారులు, పార్లమెంటేరియన్లతో కలిసి ప్రతినిధి బృందం నేపథ్య సమావేశాలలో పాల్గొంటుందన్నారు. బ్రెజిల్ లోని 11వ బ్రిక్స్ సమావేశాలలో పాల్గొనేందుకు అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# వధువుకు పసుపు కుంకుమ అందజేత



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బుక్కాపురం పంచాయితీ మజారా పుట్టుపల్లె గ్రామంలో జనసేన పార్టీ తరపున నూతన వధువుకు పసుపు కుంకుమలు అందజేసినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య తెలిపారు. ఆదివారం వధువు కుటుంబ సభ్యుల సమక్షంలో పసుపు కుంకుమలు అందజేశారు. సోమవారం కళ్యాణం జరుగనుంది. ఈ సందరరేగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగమద్దిలేటి, ఆశోక్, వేణు,హరి,శివుడు, వెంకట శివయ్య చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ నేపథ్యంలో రుద్రవరం ఎస్సై వరప్రసాద్ నేతృత్వంలో పీస్ కమిటీ సమావేశం

## శాంతియుతంగా పండగ జరుపుకోవాలని ముస్లిం పెద్దలకు విజ్ఞప్తి



**రుద్రవరం ప్రతినిధి జూన్ 01 (పల్లె వెలుగు:** బక్రీద్ పండుగ సమీపిస్తుండడంతో రుద్రవరం పోలీస్ స్టేషన్లో ఎస్సై వరప్రసాద్ పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ముస్లిం మత పెద్దలు, స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎస్సై వరప్రసాద్ మాట్లాడుతూ, బక్రీద్ పండగను శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు. ఏ విధమైన అసౌకర్యం తలెత్తకుండా పోలీస్ విభాగం పూర్తిగా అప్రమత్తంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో సమాజంలో ఐక్యత, సౌభ్రాత ృభావం నెలకొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముస్లిం పెద్దలు కూడా తమవంతుగా పూర్తిస్థాయిలో సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సంఘంలో ఏ విధమైన గందరగోళం లేకుండా పండగ నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా ప్రజల మధ్య అవగాహన పెరిగి, భద్రతా పరిస్థితులు మెరుగయ్యే అవకాశముందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# రైతులకు సబ్సిడీ కిసాన్ డ్రోన్స్ పంపిణీ చేసిన :శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు



**పాలకోడేరు చీఫ్ బ్యూరో : జూన్ 1 పల్లె వెలుగు** అభివృద్ధి అంటే ఉండి నియోజకవర్గం.. ఉండి అంటే అభివృద్ధి చెందుతున్న రైతు అనే విధంగా నియోజకవర్గం రాష్ట్రానికే ఆదర్శంగా ఉండాలని, ఆ విధంగానే ప్రతి ఒక్కరూ పని చేయాలని శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష?ంరాజు అన్నారు ఆదివారం మండల కేంద్రమైన పాలకోడేరులో రైతులకు సబ్సిడీ కిసాన్ డ్రోన్స్ పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా మఖ్యఅతిథిగా విచ్చేసిన కనుమూరు రఘురాక ృష?ం రాజు డ్రోన్ పరిశీలించి మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో పంట పొలాల్లో పనిచేయడానికే మనుషులు కరువవుతున్నారని, ఇటువంటి తరుణంలో ఈ యాంత్రీకరణ వస్తువులు రైతుతోపాటు ఆ యాంత్రాలను తయారు చేసే వారికి కూడా ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. రైతులు కూడా పరిస్థితులకు అనుగుణంగా పంట సాగు చేయాలన్నారు. దీనిలో భాగంగా వచ్చే రబీ సాగులో దుడ్డు బియ్యం కాకుండా. సన్నబియ్యం పండించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధపడాలన్నారు. సన్నబియ్యం పండించడం ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా మేలు చేసేందుకే 80 శాతం రాయితీతో ఈ డ్రోన్ లను అందించడం జరిగిందని, రైతులు దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగపరచుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా చూసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా తన ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఇష్టానుసారంగా అక్రమణలు చేసినా, కాలువలను కలుషితం చేసినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆధునిక పనిముట్లను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగపరచుకుని మరింత లాభసాటి వ్యవసాయాన్ని చేయాలని ఆమె రైతులకు సూచించారు.

జిల్లా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కునాథరాజు మురళీక ృష?ంరాజు, జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు,



సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, కొత్తపల్లి నాగరాజు, వ్యవసాయాధికారి నారాయణరావు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# గుట్టకొండ నరసింహ స్వామి దేవస్థానంలో స్కంద షష్టి సందర్భంగా విశేష పూజలు

## పుట్టమన్నుతో ఒక్కొక్కరు 108 శివలింగాలు చేసి పూజించారు





**రుద్రవరం ప్రతినిధి జూన్ 01 పల్లె వెలుగు:** స్కంద షష్టి సందరరేగా రుద్రవరం నల్లమల సమీపంలో గల గుట్టకొండ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా భక్తుల భాగస్వామ్యంతో అరుదైన విధంగా 108 శివలింగాలు పుట్ట మన్నుతో తయారు చేయడం విశేషం. ఆ తరువాత అర్చకులు అన్ని శివలింగాలను కలిపి ఒక భారీ శివలింగం ఆకారంలో అమర్చి, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామడుగు కౌశి విశ్వనాథ శర్మ భక్తుల గోత్ర నామాలతో అభిషేకాలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి క ృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందించారు.

# మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలి .



**మిడుతూరు జూన్ 1 (పల్లె వెలుగు )** మండలంలోని పీర్ సాహెబ్ పేట గ్రామంలో ఆదివారం నాడు రైతులను చైతన్య పరుస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు,ఎం సి పి ఐ యు జిల్లా కన్వీనర్ పి లాజరస్ రైతులతో మాట్లాడుతూ మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మల్యాల హంద్రీనీవా, సుజల స్రవంతి ద్వారా లిఫ్ట్ మంజూరు చేయాడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి గ్రామ గ్రామాన కరపత్రాలు పంపిణీ చేస్తూ రైతులను చైతన్య పరుస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రైతు సంఘాలు గ్రామాల ప్రజలు కూలీలు యువతి యువకులు ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. గత అనేక సంవత్సరాలుగా ఈ మండలం కరువు కాటకాలకు గురి అవుతున్న రైతులు నష్టపోతున్న ప్రభుత్వ పాలకులు పట్టించుకోకపోవడంతో మెట్ట ప్రాంత రైతులు నష్ట పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్న మిడుతూర్ మండలం మొత్తం కూడా మెట్ట ప్రాంతంగా ఉండే పరిస్థితి ఉందన్నారు. ఈ మండలంలో ఎస్ ఆర్ ఎం సి ఎస్ ఆర్ బి సి అలగనూరు రిజర్వాయర్ ఉన్న రైతులకు గ్రామాలకు త్రాగునీరు సాగునీరు వాడుకునే పరిస్థితి లేదన్నారు. అందువలన రైతులందరూ ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ముందుకు రావాలన్నారు. రాబోయే కాలంలో రైతులు అందరూ ఐక్యమత్యంతో పోరాటంలో పాల్గొని లిఫ్ట్ ఇరిగేషన్ను సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు జిల్లా నాయకులు లింగాల శ్రీనివాసులు, మరి స్వామి, వేల్పుల ఏసన్న, సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు కాటేపోగు, సోమన్న, టీ నర్సింలు వేల్పుల ఏసన్న, బిరుసాపేట గ్రామ రైతులు డి రామక ృషా?రెడ్డి,ఎల్లా నాగిరెడ్డి, రామలింగేశ్వర్ రెడ్డి, స్వామి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**గృహ నిర్మాణశాఖ అధికారులతో టీసీ నిర్వహించిన రాష్ట మంత్రి కొలుసు పార్థసారథి**

**హౌసింగ్ లేఅవుట్ నందు ఉన్న ఆప్షన్ 3 ఏజెన్సీల గృహ నిర్మాణ ప్రగతిపై సమీక్ష**

**రూఫ్ లెవెల్,రూఫ్ కాస్ట్ కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15 లోపు పూర్తి చేయాలి**



**ఏలూరుచీఫ్ బ్యూరో,జూన్ 1 పల్లె వెలుగు** ఏలూరు జిల్లాలో జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను సంబంధిత అధికారులకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి నిర్దేశించారు. ఆదివారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయం నుంచి ఏలూరు జిల్లా హౌసింగ్ సిబ్బంది హౌసింగ్ లేఅవుట్ నందు ఉన్న ఆప్షన్ 3 ఏజెన్సీల గృహ నిర్మాణ ప్రగతిపై టెలి కానారేన్స్ ద్వారా సమీక్షా చేశారు. ఏలూరు నుంచి జిల్లా గృహ నిర్మాణ అధికారి, పలువురు హౌసింగ్ ఇంజనీర్లు హాజరయ్యారు. ఈ సందరరేగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ త్రీ కింద 18,849 ఇళ్లు నిర్మించవలసి ఉండగా,ఇప్పటి వరకు 3,225 ఇళ్లు నిర్మాణం పూర్తి చేశారన్నారు.రూఫ్ లెవెల్,రూఫ్ కాస్ట్ కు చేరుకున్న ఇళ్లను ఈ నెల 15 లోపు పూర్తి చేయాలని మంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.జూన్ నెల 15 వ తేదీ వరకు ఆప్షన్ 3 ఏజెన్సీ వారిగా ఇండ్ల నిర్మాణ లక్ష్యాలను నిర్దేశించారు. సదరు లక్ష్యాలను పూర్తి చేయుటకు గృహ నిర్మాణ సిబ్బంది సకాలంలో మెటీరియల్స్,బిల్లులు అందచేయవలసిందిగా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ జి.సత్యనారాయణ, ఈ స్థాయిలో హౌసింగ్ ఇంజనీర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు తెలపండి.. పరిష్కారానికి కృషి చేస్తా..

## టీడీపీ నేత చంద్ర మౌలిశ్వర్ రెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు** సమస్యలు ఉంటే తెలపాలని, ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు క ృషి చేస్తానని మసీదుపురం తెలుగు దేశం పార్టీ నాయకులు,మండల క్లస్టర్ ఇంచార్జ్ నరాల చంద్ర మౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ, మాల పేటలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా,వాటిని నమోదు చేసుకున్నారు. నమోదు చేసుకున్న సమస్యలపై శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి ద ృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం అయ్యేందుకు క ృషి చేస్తామన్నారు. ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నందుకు ఎమ్మెల్యేతో పాటు, టిడిపి నేత నరాల చంద్రమౌళీశ్వర రెడ్డికి ప్రజలు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు నరాల జయచంద్రారెడ్డి, పెరుమాళ్ల వెంకటాద్రి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ శాఖలో విధులు నిర్వహించి పదవి విరమణ దిబ్బలమ్మకు ఘనసన్మానం.



**పల్లె వెలుగు గడివేముల** నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవయి గ్రామానికి చెందిన అంకగల్ల కీర్తిశేషులు బుట్టేన్న కుమార్తె శ్రీమతి దిబ్బలమ్మ పెసరవయి గ్రామంలో పుట్టి ఉన్నత శిఖరాలకు ఎదిగి తనదైన శైలిలో సాంఘిక సంక్షేమ శాఖలో విధులు నిర్వహించి సందరరేగా కర్నూల్ లో అంబేద్కర్ భవనం నిర్వహించిన పదవి ప్రోగ్రాం తోటి ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు బంధుమిత్రులు పాల్గొని ఆమెకు గణ సన్మానం నిర్వహించారు, చిన్న గ్రామంలో జన్మించి ఆమెకు ఎన్నో పదవులు పొంది ఉన్నతాధికారులతో ఉత్తమ అవార్డులు అందుకొని ఈరోజు పదవి విరమణ సందరరేగా గ్రామ ప్రజలు బంధుమిత్రులు, కీర్తిశేషులు పెద్ద వెంకటస్వామి చిన్న వెంకటస్వామి కుమారులు, కుమార్తెలు వారి బంధువర్గము ఆమెకు అపూర్వ ఘన సన్మాన నిర్వహించారు, పదవి విరమణ పొందిన ఆమెకు ఎల్లవేళలా దేవుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన అంకగల్ల శ్రీనివాసులు, వెంకట్,మద్దిలేటి,బాలరాజు, చిన్నబాబు, సామన్న, వెంకటేశ్వర్లు,రాముడు, కరిముల్లా,శ్రీదేవి, సరోజమ్మ, నాగరాజు,సహచర ఉద్యోగస్తులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పావన లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్ట ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 1 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె గ్రామంలో శ్రీ పావన లక్ష్మీనరసింహస్వామి పున ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు ఆదివారం నాడు ఓబులంపల్లి గ్రామం చేరుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు ఘన స్వాగతం పలికారు. శ్రీ పావన లక్ష్మీ నరసింహా స్వామికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రాష్ట్ర మంత్రిగా ఉన్న సమయంలో 25 లక్షల రూపాయలు దేవాదాయ శాఖ నుండి మంజూరు చేయించారు. మళ్లీ ఇప్పుడు పున ప్రారంభోత్సవం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందని గ్రామ నాయకులు పేర్కొన్నారు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్వామివారిని దర్శించుకున్నారు.. అనంతరం ఎమ్మెల్యే కు గజమాలతో సత్కారం చేశారు. ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు.



# వెన్నుపోటు దినము ర్యాలీకి తరలి రండి..




**పల్లె వెలుగు వెలుగోడు:**ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మాజీ శిల్ప చక్రపాణి రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీ నా రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవంలో శనివారం నాడు వెలుగోడు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వెలుగోడు మండల వైసిపి నాయకులు కార్యకర్తలు కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరమైన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఒక హామీని కూడా నెరవేర్చకపోవడంతో ఈ వెన్నుపోటు దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు కావున మండలంలోని అన్ని గ్రామాలనుండి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డి అంబాల ప్రభాకర్ రెడ్డి దేశం తిరుప%శీ%రెడ్డి వంగాల నాగేశ్వర్ రెడ్డి ఇలియాస్ ఖాన్ షంషిర్ అలీ తదితర నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేస్తాం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 1 పల్లె వెలుగు** రోటరీ క్లబ్ అధ్యక్షుడు రామక ృషా?రెడ్డి రోటరీ క్లబ్ సాధారణ సమావేశం ఆదివారం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు పట్టణంలోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షులు రామక ృషా?రెడ్డి ప్రధాన కార్యదర్శి రత్నరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందరరేగా అధ్యక్షులు రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సేవలను గూర్చి క్లుప్తంగా వివరించారు రాబోయే రోజుల్లో చేయు కార్యక్రమాలను గురించి తెలిపారు. ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు సేవా ద ృక్పథంతో పనిచేస్తుందని అధ్యక్షులు రామక ృషా?రెడ్డి అన్నారు. రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు యర్రం పాపిరెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, బ్యాంకు సుబ్బారెడ్డి, బ్యాంకు బాలిరెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త శబరిష్ సత్యం, పేరూరు విజయ్ కుమార్,వై సురేష్ కుమార్, బైసాని,రవి ప్రకాష్ మా టీవీ ప్రసాద్ ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల గురించి వివరించారు.

# టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుకు కీలక బాధ్యతలు అప్పగించిన కేంద్రం

పల్నాడు జిల్లా నరసరావుపేట టీడీపీ పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీక ృష?దేవరాయలుకు కేంద్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు లభించాయి. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ఆంధ్రప్రదేశ్ కమిటీ ఛైర్మన్‌గా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం పట్ల తెలుగుదేశం పార్టీ వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీ వంటి కీలక అంశాలను పర్యవేక్షించే ఎఫ్‌సీఐ కమిటీకి ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు నేత ృత్వం వహించనున్నారు. ఈ హోదాలో ఆయన రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించనున్నారు. ముఖ్యంగా, ధాన్యం సేకరణ ప్రక్రియ, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఇతర పంటల ఉత్పత్తుల సేకరణ, ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాల అమలు తీరు వంటి అనేక అంశాలపై ఆయన లోతైన అధ్యయనం చేయనున్నారు. తద్వారా రాష్ట్రంలో ఆహార భద్రతకు సంబంధించిన విషయాల్లో కేంద్రానికి తగిన సూచనలు, సిఫార్సులు అందించే అవకాశం ఆయనకు లభించింది.తనకు ఈ నూతన బాధ్యతలు అప్పగించడం పట్ల ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు సంతోషం వ్యక్తం చేశారు. తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక పదవిని ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన హ ృదయపూర్వక క ృతజ్ఞతలు తెలిపారు.

# అడవిలోనని భావించి పట్టించుకోకండి ఇది ప్రజల కళ్లముందే ఉన్న సమస్య



**వెలుగోడు, జూన్ 1 పల్లె వెలుగు):** వెలుగోడు %--% ఆత్మకూరు రోడ్డులోని సి.పి.నగర్‌లో ఉన్న రిలాక్స్ టీ హోటల్ సమీపంలో ఉన్న పబ్లిక్ కొళాయి గురించి స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొళాయి అసలు అడవిలో ఉందనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఇది ప్రజల నివాస ప్రాంతంలోనే ఉన్నా పరిస్థితి మాత్రం గమనించదగ్గ విధంగా ఉంది.చుట్టూ పిచ్చిమొక్కలు, రబ్బర్ చెట్లు పెరిగిపోయి పర్యావరణం పూర్తిగా అపరిశుభ్రంగా మారింది. ముఖ్యంగా పాములు తిరుగాడుతూ ఉండటం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. త్రాగునీటి కోసం వచ్చే ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీ అధికారులు కనీసం ఈ ప్రాంతాన్ని పరిశుభ్రపరచడంలో ద ృష్టి పెట్టకపోవడంపై స్థానికులు అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, పెద్ద దురెటన జరిగే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రజల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చెరువులను తలపించేలా పంట పొలాలు , మురికి కూపాలుగా గ్రామాలు



**దొర్నిపాడు జూన్ 1 పల్లె వెలుగు** ఇటీవల కురిచిన అకాల వర్షాలకు చెరువులను తలపించేలా పంట పొలాలు ఉంటే గ్రామాలలో వర్షపు నీళ్లు గుంతలలో నిలువ ఉండి మురికి కూపాలుగా దర్శనమిస్తుం డడంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది ఒకవైపు కరోనా కోరలు చాస్తూ వ్యాపిస్తుంది, దీనికి తోడు గ్రామాలలో పారిశుద్ధ పనులు పడక వేయడంతో బురద మయంగా గ్రామాలు ఉన్నాయి, దొర్నిపాడు మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రధాన రోడ్లు సరిగా లేక గుంతల మయంగా ఉండడంతో నీరు నిలువ ఉండి దోమలు చేరి దుర్వాసన వస్తుఉండడంతో ప్రజలు గుంతలు పూడ్చి మురికిని తొలగించాలని కోరుతున్నారు, సంబంధిత పంచాయతీ అధికారులు గ్రామ సర్పంచులు చొరవతీసుకొని పారిశుద్ధ పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని కోరుతున్నారు





# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### గీతాంజలి హైస్కూల్ 2006-07 లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానం

**కేసముద్రం, జూన్ 01(పల్లె వెలుగు:** 18 సంవత్సరాల క్రితం కేసముద్రం స్టేషన్ గీతాంజలి హైస్కూల్ లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని విసిబి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. గీతాంజలి హైస్కూల్ లో 2006-07 లో పదవ తరగతి చదువుకొని 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో వారి మిత్రుడు గోపాల శ్రీకాంత్ కు నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలతోనే ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి ఆశీర్వాదం పొందారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులంతా ఇంకా ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గనే యాదగిరి, గంట మహేందర్ రెడ్డి, పాశికంటి కుమార్, ఓరుగంటి శ్రీనివాస్, బందెల బాలరాజు, కుమార్, లెంకలపల్లి సంతోష్, గాజుల రవి కళ్యాణ్, పుష్ప, నిర్మల, కళావతి, విద్యార్థినీ విద్యార్థులు నలుగొప్పుల హరీష్, మాంకాల సాగర్, మరిపల్లి రోమన్, గూడ శ్రావ్య, తాటికొండ సంతోషి, లక్ష్మి, పనికర శిరీష, గంట నివిల్, చిట్టె నరేష్, గుండు దిలీప్, అనిల్, ఎదర బోయిన శ్రీకాంత్, వీరన్న హసీనా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## మాట నిలుపుకున్న మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు

### రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు అధ్యక్షులు బాదం ప్రవీణ్



**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) జూన్ 1:** 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్ష నేత, ఉద్యమకారుడిపై గౌరవంతో మల్లంపల్లి మండలానికి జే.డి మల్లంపల్లి మండలం గా నామకరణం చేపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లి ని జే. డి మల్లంపల్లి గా ప్రకటించిన సందర్భంగా మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ములుగు జిల్లా కేంద్రం లో విలేకరుల తో మాట్లాడారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పి చైర్మన్, కీర్తిశేషులు కుసుమ జగదీష్ పేరు మీద శనివారం రోజున జేడీ మల్లంపల్లి మండలం గా జీవో జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఆయన జగదీష్ అభిమానిగా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన జగదీశ్ ఉద్యమ కాలం లో మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేసాడని అన్నారు. జగదీశ్ మరణం అనంతరం టి ఆర్ ఎస్ నాయకులు మల్లంపల్లి మండలాన్ని ఆయన పేరు మీద జే డి మల్లంపల్లి మండలం గా ప్రకటిస్తామని ఆయన దశదినకర్మ రోజున ప్రసంగాలకే పరిమితమై ప్రగల్బాలు పలికారని అన్నారు. తరువాత వచ్చిన సార్వత్రిక ఎన్నికల్లో తూతూ మంత్రంగా మల్లంపల్లిని మండలంగా ప్రకటన చేశారని పేర్కొన్నారు. ఎలక్షన్ల ప్రచారంలో మల్లంపల్లి కి వచ్చిన సందర్భంలో సీతక్క మాట్లాడుతూ.. మల్లంపల్లి మండలాన్ని జెడి మల్లంపల్లి మండలం గా మండల ఏర్పాటు చేసి ఉద్యమకారుడికి గుర్తింపు దక్కేలా చేస్తామని అన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు మంత్రి సీతక్క ఆ మాటను నిలుపుకున్నారని అన్నారు. జగదీష్ దశదినకర్మ రోజున టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన విదంగా మల్లంపల్లి మండల కేంద్రం లో జగదీష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రవీణ్ టి ఆర్ ఎస్ నాయకులను డిమాండ్ చేశారు.

## ఘనంగా అయ్యప్ప ఆలయ ప్రధాన తాంత్రి జన్మదిన వేడుకలు.

### హాజరై శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.



**కేసముద్రం, జూన్ 01(పల్లె వెలుగు):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రధాన తాంత్రి బ్రహ్మశ్రీ విషు? నారాయణ పొట్టి జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని గణపతి మినీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మండల నాయకులతో హాజరై ప్రధాన తాంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళ రమేష్ భరత్ రూపొందించిన ఆడియో వీడియో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మాజీ ఎంపీపీ చంద్రమోహన్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, కేసముద్రం టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు వీరు నాయక్, గురుస్వాములు, అయ్యప్ప భక్తులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి ప్రజావాణి రద్దు.

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్1:** ములుగు జిల్లా కలెక్టరేట్లో నేడు (02.06.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నేపథ్యంలో ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 1 పల్లె వెలుగు** జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఆవిరావేం సందర్భేగా, ములుగు జిల్లా లోని ప్రతి మండలంలో , ప్రతి గ్రామంలో , పార్టీ కార్యాలయాల్లో , జాతీయ జెండాను , పార్టీ జెండాను ఆవిష్కరించాలని ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు రాష్ట్ర ఆవిరావే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అన్ని మండల పార్టీల అధ్యక్షులకు పార్టీ శ్రేణులకు,కార్యకర్తలకు,యువకులకు,పిలుపు నిచ్చారు



## తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్.



**కేసముద్రం, జూన్ 01పల్లె వెలుగు:** తెలంగాణ రాష్ట్ర ఆవిరావే దినోత్సవం సందర్భేగా మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి, 2001లో టిఆర్ఎస్ ను స్థాపించారు. మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహోద్యమాన్ని నిర్మించారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు. పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలన కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అదుతేంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ గుర్తు చేశారు. నేరాలను అరికట్టేందుకు, ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు పలు ఫ్లైఓవర్స్, అండర్ పాసులు నిర్మించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం, శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని శంకర్ నాయక్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని శంకర్ నాయక్ కొనియాడారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2 లక్షల 45 వేల ఎకరాలకు సాగునీరును సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర?గా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. సంక్షేమంలో పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చెప్పారు.

అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించారని, విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి రూ.20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని శంకర్ నాయక్ తెలిపారు. వృద్ధాప్య, వితంతు, గీత, నేత, బీడీ కార్మికులు, వికలాంగులకు పెన్షన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ.1లక్ష 116 లను ఉచితంగా అందించారన్నారు. మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్, అమ్మ ఒడి కార్యక్రమాలు, అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని శంకర్ నాయక్ తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సుదీర రాజకీయ, పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భేగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు, దేశవిదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ సదస్సుకు మూడవసారి ఎంపికైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు.



**కేసముద్రం, జూన్ 01(పల్లె వెలుగు:** కేసముద్రం మండలం లోని పెనుగొండ జడ్పీహెచ్ఎస్ లో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డా.వి.గురునాధరావు జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి నిర్వహిస్తున్న 2024-25 జాతీయ సదస్సు కు ఎంపికయ్యారు. ఈ సదస్సు 2025 జూన్ 26%--%27 తేదీలలో న్యూఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, విద్యా బోధనాశాస్త్రంలో కొత్త ఆచరణలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడే జాతీయ వేదికలో గురునాధరావు ప్రాజెక్ట్ హ్యాండ్స్-ఆన్ ఫిజిక్స్, విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, అనుభవాత్మక పఠనాన్ని అభివృద్ధి చేసేలా రూపొందించబడింది. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిష్టాత్మక ఎన్సిఇఆర్టి వేదికపై మూడోసారి ప్రదర్శనకు ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడిగా గురునాథ రావు నిలిచారు. దీనికి ముందు 2018, 2022 లలో ఈ సదస్సులో పాల్గొని జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. ఆయనకు రెండు డాక్టరేట్ డిగ్రీలు ఉండగా, సుమారు 100 పరిశోధనా పత్రాలను వివిధ యూనివర్సిటీలు, ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు నిర్వహించిన సదస్సులలో, సెమినార్లలో సమర్పించిన గొప్ప అనుభవం గురునాథ రావు స్వంతం. జాతీయ సదస్సుకు ఎంపికైన డా.వి. గురునాధరావు కు, ఆయనను ప్రోత్సహించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె.యాదగిరి కి జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి విద్యాశాఖ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## తంగేడు మైదానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 1:** జూన్ 2 తేదీ జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిరావే దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఉదయం 8:30 గంటలకు ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిరావే దినోత్సవం సందర్భేగా జెండా ఆవిష్కరించ నున్న మంత్రి వర్యులు సీతక్క ఉదయం 08.55 గంటలకు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం కు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు. ఉదయం9.00 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 9:05 నిమిషాలకు మంత్రి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం 9.10 నిమిషాలకు జిల్లా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ముగుస్తుంది. అనంతరం ములుగు క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండనున్నారు



## చిన్నారులకు మండల నాయకుల ఆశీర్వదాలు.





**కేసముద్రం, జూన్ 01 పల్లె వెలుగు:** కేసముద్రం మున్సిపాలిటీ కిష్టాపురం కాలనీకి చెందిన గొల్లమందల జ్యోతి-విజయ్ దంపతుల కవల కుమార్తెలు మనస్విని, మనస్వితల నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ, చిన్నారి ధరన్ తేజ్ పంచ కట్టు వేడుకలో వేరువేరుగా పాల్గొన్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ లు చిన్నారులను ఆశీర్వదించారు.

## ఎంతో తెలివిగా... రష్యాపై డ్రోన్ దాడులు చేసిన ఉక్రెయిన్!

రష్యాలోని వ్యూహాత్మక వైమానిక స్థావరాలపై ఉక్రెయిన్ అత్యంత పకడ్బందీగా, భారీ స్థాయిలో డ్రోన్లతో దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర పాటు రహస్యంగా ప్రణాళిక రచించి, 'ఆపరేషన్ స్పైడర్ వెబ్' పేరుతో ఈ కార్యాచరణను అమలు చేసినట్లు సమాచారం. ఈ దాడుల్లో రష్యాకు చెందిన కీలకమైన బాంబర్ విమానాలు ధ్వంసమైనట్లు ఉక్రెయిన్ ప్రకటించగా, రష్యా మాత్రం దాడులను తిప్పికొట్టామని, స్వల్ప నష్టమే వాటిల్లిందని పేర్కొంది.

**ఆపరేషన్ స్పైడర్ వెబ్ వివరాలు** ఉక్రెయిన్ రహస్య సంస్థ ఎస్‌బీయూ ఈ 'ఆపరేషన్ స్పైడర్ వెబ్'ను అత్యంత చాకచక్యంగా నిర్వహించినట్లు బీబీసీ కథనం వెల్లడించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ ఈ ఆపరేషన్‌ను వ్యక్తిగతంగా పర్యవేక్షించారని ఎస్‌బీయూ వర్గాలు తెలిపినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు. ముందుగా ఎఫ్‌పీవీ డ్రోన్లను రష్యా భూభాగంలోకి రహస్యంగా తరలించి, ఆ తర్వాత చెక్కతో చేసిన కదిలే క్యాబిన్లను కూడా రష్యాలోకి చేరవేశారు.

ఈ క్యాబిన్లను ట్రక్కులపై అమర్చి, వాటి పైకప్పుల కింద డ్రోన్లను దాచిపెట్టారు. దాడి సమయంలో, నిర్దేశిత సిగ్నల్ అందిన వెంటనే ఈ క్యాబిన్ల పైకప్పులు రిమోట్ కంట్రోల్ ద్వారా తెరుచుకున్నాయి.

# కాపు భవనం నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తాను






## రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటుతో యువతకు ఉద్యోగావకాశాలు బలిజ రాయల్ ప్రతిభ పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలో కాపు భవన్ నిర్మాణానికి తన తరపున 1 కోటి రూపాయలు అందజేస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని సి.క్యాంపులో ఉన్న టిజివి కళాక్షేత్రంలో కర్నూలు నగర తెలగ, కాపు, బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్‌లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి టి.జి భరత్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. లేపాక్షి నుండి కొప్పర్తి, ఓర్వకల్లు వరకు పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఇక్కడ భారీగా పరిశ్రమలు ఏర్పాటవుతాయని తెలిపారు. ఇటీవల బీసీ భవన్ నిర్మాణానికి కోటి రూపాయలు సహకారం అందిస్తానని ప్రకటించానన్నారు. ఇదేవిధంగా కాపు భవన్ నిర్మాణానికి సైతం కోటి రూపాయలు తన తరపున అందిస్తానని పేర్కొన్నారు. ఇంకా అవసరమైతే ప్రభుత్వం తరపున సహకరిస్తామన్నారు. తమ ప్రభుత్వం అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తోందన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన నగరంగా అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. హైకోర్టు తరహాలోనే కర్నూల్లో ఏర్పాటుచేయబోయే హైకోర్టు బెంచ్ భవనం ఉంటుందన్నారు. తమ ఎన్డీయే ప్రభుత్వం ఇలాగే కొనసాగితే అభివృద్ధికి ఆటంకం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్జా రామకృష?, పత్తి ఓబులయ్య, అనంత నాయుడు, ఆంజనేయులు, చంద్రశేఖర్, విజయభాస్కర్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, టూరిజం డైరెక్టర్ ముంతాజ్, కార్పొరేటర్ రమణమ్మ, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సైకిల్ దినోత్సవం







## రోజు వారి కార్యక్రమాల్లో సైకిల్ వాడకం అలవాటు చేసుకోవాలి - డా వేణుగోపాల్, సెట్కూరు సీఈఓ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా యువజన సర్వీసుల శాఖ–సెట్కూరు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ %డ% స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ సంయుక ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం ను పురస్కరించుకొని స్థానిక అవుట్ డోర్ స్టేడియం నుండి సైకిల్ ర్యాలీ ని సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ని ఐదు రహదారుల కూడలి, రాజ్ విహార్, జిల్లా పరిషద్, పాత కంట్రోల్ రూమ్ మీదుగా వెళ్లి తిరిగి అవుట్ డోర్ స్టేడియం వరకు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ డా!! వేణుగోపాల్ గారు మాట్లాడుతూ సైకిల్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఈ దినోత్సవంను 2018 నుంచి జరుపడం జరుగుతున్నదని . ప్రపంచ సైకిల్ దినోత్సవం ను ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని కానీ ఫిట్ ఇండియా మిషన్ ఈ సందరాన్నే జూన్ 1, 2025న (ఆదివారం) సైకిల్‌తో ఆదివారాలు అనే ప్రత్యేక కార్యక్రమం తో జరుపుకోవాలని ప్రతిపాదించిందని కావున ఈరోజు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరానికి గాను థీమ్ గా "%జఎఎశ్రీఅఅస్త్ర టశీతీ ఖ ాాబర్ఘఅఖుఎశ్రీవ ఖీబ్బతీవ%" (స్థిరమైన భవిష్యత్తు కొరకు సైక్లింగ్) పేర్కొన్నారని సైకిళ్ల పాత్రను ఈ థీమ్ తెలుపుతుందని తెలిపారు ఈ సైకిల్ వాడకం వలన ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, పర్యావరణ కాలుష్యం ఏర్పడదని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు తమ రోజు వారి కార్యక్రమాల్లో సైకిల్ వాడకం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ అధికారి శ్రీ చంద్ర శేఖర్ గారు మాట్లాడుతూ ఫిట్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా 25 వారాల పాటు సైక్లింగ్ కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలిపారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి భూపతి రావు మాట్లాడుతూ ప్రభుత్వాల పరంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ స్వఛ్ఛంద సంస్థలు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ సైకిల్ వాడకంపై, సైక్లింగ్ చేయడంవల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కలిగిస్తున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి రాహుల్ రెడ్డి, బి.క్యాంపు వృత్తి విద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ స్వామి నాయక్, ఫిసికల్ డైరెక్టర్ పద్మావతి, రాష్ట్ర యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్, హ్యాండ్ బాల్ సంఘం జిల్లా కార్యదర్శి డా!! రుద్రా రెడ్డి, అథ్లెటిక్ కోచ్ కాశీ రావు, టైక్వండో కోచ్ కార్తికేయన్, క్రీడా శిక్షకులు, క్రీడా కారులు, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# హలో ముదిరాజ్... ఛలో వెంకటాపూర్ సభకు సంబంధించి, రివ్యూ మీటింగ్







**ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు) జూన్ 1:** వెంకటాపూర్ మండల మరియు ములుగు జిల్లాలోని వివిధ మండలం లోని 40 మంది ముదిరాజ్ పెద్దలతో %వీజూా% రాష్ట్ర కమిటీ ఈ సమావేశం నిర్వహించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో %వీజూా% వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్ట శ్రీనివాస్ ముదిరాజు మాట్లాడుతూ... నిర్వహించిన ఈ సభ కి ఎవరికి వారే స్వఛ్ఛందంగా వివిధ ప్రాంతాల నుండి మరియు ములుగు జిల్లాలోని వివిధ మండలాల నుంచి, గ్రామాల నుంచి వెంకటాపూర్ సభకు వచ్చేసిన ప్రతి ముదిరాజ్ కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ, దీన్ని మనం ముదిరాజుల చైతన్యంగా పరిగణించాల్సిందని హర్షం వ్యక్తం చేశారు.... ఇది ఆరంభం మాత్రమే అని గుర్తు చేస్తూ, పోస్టర్లో ప్రస్తావించిన ఏడు ప్రధానమైన డిమాండ్ల గురించి మరియు ప్రధాన డిమాండ్ అయిన బీసీ-డీ నుంచి బిసీ-ఏ కి రిజర్వేషన్ మార్చే అంశం గురించి, ప్రతి మూడు నెలలకు ఒకసారి తెలంగాణలోని 33 జిల్లాలో ఇదే విధంగా సభ నిర్వహిస్తుందని, ప్రభుత్వం మన ప్రధానమైన డిమాండ్లని నెర వెర్చే వరకు పోరాటం ఆగదని సందర్భంగా తెలియజేశారు... అదే విధంగా %వీజూా% ములుగు జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ఏ సంకల్పంతో అయితే ఈ సభను ఏర్పాటు చేసిందో దానికి చాలా పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని, ముదిరాజులు విద్య,ఉద్యోగ,వ్యాపార,రాజకీయ సాధికారత మరియు చైతన్యం కోసం ఇలాగే ఐకమత్యంగా పోరాడితే, మన ముదిరాజులు రాబోయే తరం అంతా కూడా అభివృద్ధిలో ముందుకు పోతారని, సామాజికంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తూ.... ఈ సభ కోసం, ఈ సభ సక్సెస్ కోసం కృషి చేసిన ప్రతి ముదిరాజ్ బంధువుకి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీస రమేష్ ముదిరాజ్ గారు, సాంస్కృతిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు మల్లిక్ %వీఎఖ% ముదిరాజ్ గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లం వేణుమాధవ్ ముదిరాజ్ గారు, రాష్ట్ర కార్యదర్శి గుల్ల సత్తన్న ముదిరాజ్ గారు, ములుగు జిల్లా అధ్యక్షులు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ గారు, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ గారు, మరియు ములుగు జిల్లాలోని మరియు వెంకటపురం మండలంలోని ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు మరియు వివిధ సంఘాల సొసైటీల ముదిరాజ్ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

# రేపు నగరపాలకలో వినతుల స్వీకరణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# బి ఎల్ ఆర్ వారి నామకరణ మహోత్సవంలో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**అమరాపురం పల్లె వెలుగు జూన్ 01:** మండల పరిధిలోని పులి కుంట గ్రామం నందు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శకుంతల (శిల్ప) బిఎల్ఆర్ వీరకేతరాయ వారి కుమార్తె నామకరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మరియు వారి సన్నిహిత నాయకులతో కలిసి పాల్గొన్నారు. హాజరైన వారికి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆదినారాయణ, తమ్మడేపల్లి హనుమంతరాయ, ఉగ్ర నరసింహ, హేమావతి రంగనాథ్, పులికుంట జయరామప్ప, మాజీ వైస్ ఎంపీపీ గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# జెడి మల్లంపల్లి మండలం గా నామకరణం చేసిన మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు


## పోపా (పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్ , చుంచు రమేష్ ,





**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్1:** ములుగు జిల్లాలోని ఈ మధ్యనే మండలంగా ఆవిరభవించిన మల్లంపల్లి అనే మండల కేంద్రానికి కీర్తిశేషులు ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ మల్లంపల్లి వాస్తవ్యులు అయిన కుసుమ జగదీష్ పద్మశాలి పేరుతో మల్లంపల్లి మండలానికి జె డి మల్లంపల్లి మండలం అని నామకరణంతో జీవో విడుదలైనందుకు పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ జగదీష్ తెలంగాణ ఉద్యమంలో అనేకమైన పోరాటాలు చేసి తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ ఆవిరావేంలో ఒక కీలక పాత్ర పోషిస్తూ ఒక గొప్ప స్థాయికి ఎదిగి ములుగు జిల్లాకు జిల్లా పరిషత్ చైర్మన్ గా అనేక సేవలు చేసి తన స్వగ్రామం అయిన మల్లంపల్లి గ్రామాన్ని ఒక మండల కేంద్రంగా చేయాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వానికి అనేకమైన ప్రతిపాదనలు పంపడం వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము మల్లంపల్లి గ్రామాన్నిమండలం గా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జీవో తెప్పించినందుకు మంత్రి సీతక్క కు,మన ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డికి పోపా (పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్ , చుంచు రమేష్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పక్షాన డాక్టర్ చందా మల్లయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అయిన డాక్టర్ కూరపాటి రమేష్ పద్మశాలి ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీ




**ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు జూన్ 1:** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు యూనిట్ల మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు ప్రభుత్వం అందించనుంది. ఇందులో భాగంగా జూన్ 2న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం వేడుకలను నిర్వహించనున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సాయంత్రం 4 గంటలకు నిర్వహించే వేడుకల్లో రాజీవ్ యువ వికాసం యూనిట్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ చేస్తారు. ప్రతి నియోజకవర్గం పరిధిలో స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో రాజీవ్ యువ వికాసం లబ్ధదారులకు వీటిని అందజేసేందుకు తెలంగాణా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆయా నియోజకవర్గాల్లో సాయంత్రం 4.00 గంటలకు నిర్వహించి వేడుకల నందు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. అనంతరం ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే తన సందేశాన్ని అందిస్తారన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరు చేసిన స్వయం ఉపాధి యూనిట్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో సాయంత్రం నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ప్రజలు, ప్రజాప్రతి నిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను కోరారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com